Regd: No H. 654 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రజనత
చందా వివరాలు
సంవత్సరం రూ. 27-00
6 నెలలు రూ. 14-00
3 నెలలు రూ. 7-00
మూడు నెలలకు తక్కువ చందా స్వీకరించబడదు
వివరాలకు:
మేనేజర్.
ఆంధ్ర జనత
గాంధీ భవనం హైదరాబాదు,

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

ప్రెసిడెంట్
వెజటబుల్ హెరాయిల్, స్నో టాల్కం పౌడర్
బాలామంచివి
నాణ్యతకు...
RATHOD TRADING CO., MADRAS

సంపుటి 5 హైదరాబాద్, బుధవారం 12-3-1959 సంచిక 5

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ ముక్కలయే సూచన

స్త్రీలు: పసుపు

హైదరాబాద్, ఆగస్టు 11

మనదేశంలో ఆడవారు పసుపు ఉపయోగించటం తగ్గించారా అని అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తూర్పు యూరప్‌లో పసుపు అమ్మకానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, పసుపును ఇతర విధాల ఉపయోగించటానికి కూడా పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు.

స్త్రీలు పౌడర్ మొదలగునవి వాడటంమానివేసి పసుపును అధికంగా వాడటం ప్రారంభిస్తారా అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

స్పీకర్: వాడటం, వాడకపోవటం వారి ప్రాథమిక హక్కు.

—ఎ. ఎన్. ఎస్.

కెరళ ఓటర్ల జాబితాల ప్రచురణ

త్రివేండ్రం, ఆగస్టు 11

ఇంటింటికి వెళ్ళి ఓటర్ల పేర్లు కనుక్కొని తయారు చేసిన ఓటర్ల జాబితా అలో 56 అసెంబ్లీ నియోజక వర్గాల జాబితాలను ప్రచురించారు. అసెంబ్లీ నియోజక వర్గాల సంఖ్య 114.

అభ్యంతరాలు తెలుపటానికి, కొత్త అభ్యర్థులను నమోదుచేయటానికి నిన్నటి నుంచి 30 రోజుల వరకు గడువు నిర్ణయించారు.

స్వతంత్ర పార్టీపట్ల వైఖరి విషయంలో తీవ్ర భేదాభిప్రాయాలు

("ఆంధ్రజనత" విలేఖరి)

నిడుబ్రోలు, ఆగస్టు 11

స్వతంత్ర పార్టీ పట్ల అవలంబించ దగిన వైఖరిని గూర్చి అగ్రనాయకులలో తీవ్ర విభేదాలు ఉద్భవించిన కారణంగా, సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ విచ్ఛిన్నం కావటం తథ్యమని అతి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

సోషలిస్టుడెమోక్రటిక్ పార్టీ ఏర్పడి మూడు నెలలైనా కాలేదు.

స్వతంత్రపార్టీ విధానాలు, కార్యక్రమాలతో నిమిత్తంలేకుండా, అవి ఏమైనాసరే, ఆపార్టీతో సత్సంబంధాలు అవసరమని ఒకప్పుడు రంగాగారి అనుచరులైన ఎస్. డి. పి. వర్గం కొందరు గట్టిగా కోరుతున్నారు. కాంగ్రెసేతర, కమ్యూనిస్టేతర శక్తులన్నింటినీ కూడగట్టుకోవాలని వీరి సంకల్పం. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీలో రెండవ వర్గమైన శ్రీ పి. వి. జి. రాజు, తదితర సోషలిస్టులు మరీక్స్ లెనిన్ పథమైన స్వతంత్ర పార్టీతో బహిరంగంగా కలిసి పోవటానికి "బిడియ"పడుతున్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. వి. జి. రాజుగారు ఇటీవల స్వతంత్ర పార్టీని గూర్చి కాస్త "అటూ, ఇటూగా"

మూట్లాడినందుకు ఎస్. డి. పి. లోని డి. పి. వర్గం పెద్దలు కొందరు ఆగ్రహావేశులైనట్లు తెలుస్తున్నది.

ఇటీవల స్వతంత్ర పార్టీ మహా సభలకు ఎస్. డి. పి. పరిశీలకులు కొందరు హాజరైనారు. బహుశా కొద్ది వారా

(మిగతా 4వ పేజీలో)

విమోచనోద్యమ ఖైదీలు

13వ తేదీ నాటికి విడుదల సమాప్తి

త్రివేండ్రమ్, ఆగస్టు 11

విమోచనోద్యమం సందర్భంగా అరెస్టు కాబడి జైళ్ళలో ఉన్న ఖైదీలందర్నీ, హింసా నేరాల క్రింద శిక్షించబడిన వారు తప్పించి ఆగస్టు 13వ తేదీలోగా విడుదల చేయటం జరుగుతుందని అధికారికంగా నేడు ప్రకటించ బడినది.

ఆగస్టు 1వ తేదీ నుంచీ ఖైదీలు జట్లు జట్లుగా విడుదల చేయబడు తున్నారు. ఆఖరి జట్టును ఆగస్టు 13వ తేదీన విడుదల చేస్తారు,

గవర్నర్ అధికారాన్ని స్వీకరించిన నాటికి (జూలై 31వ తేదీన) జైళ్లలో మొత్తం 6 వేల మంది ఖైదీలు ఉన్నారట.

ఆసియా, దూరప్రాచ్య దేశాలలో జనాభా పెరుగుదలను అరికట్టడం ఎంతైనా అవసరంఅనివాషింగ్టన్‌లో ప్రచురించబడిన ఒక జనాభాలెక్కలపుస్తకంలో పేర్కొన్నారు.

కల్నల్ నాసర్‌కు ఇండియా ఆహ్వానం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కల్నల్ నాసర్‌ను ఆయనకు వీలుగా ఉన్నప్పుడు భారత పర్యటనకు రావలసిందిగా ఆహ్వానించినది. అయితే ఆయన పర్యటనకు ఇంకా తేదీ నిర్ణయమేమీ జరగలేదు.

ఈ విషయాలను నేడు లోక్‌సభలో విదేశాంగమంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీ ఖాన్ చెప్పారు. బహుశా ఆయన ఈ శరదృతువులో రావచ్చునని కూడా శ్రీ ఖాన్ అన్నారు.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనావకాశం

లోక్‌సభలో కెంద్ర ఉప మంత్రి శ్రీ సతీష్‌చంద్ర వివరణ

న్యూఢిల్లీ, అగస్టు 11

ఆంధ్ర ప్రదేశ్‌లో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని నెలకొల్పాలన్న విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఒక ప్రతిపాదన అందజేసిందని కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ఉప మంత్రి శ్రీ సతీష్‌చంద్ర నేడు లోక్ సభలో వెల్లడించారు.

శ్రీ టి. బి. విఠల్ రావు, శ్రీ నాగిరెడ్డిగార్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఫ్యాక్టరీకి అవసరమైన పెట్టుబడిలో నూటికి 51 వంతుల సొమ్మును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరించటానికి ప్రతిపాదించిందని శ్రీ సతీష్‌చంద్ర వెల్లడించారు

కేంద్ర ప్రభుత్వం కొన్ని షేర్లు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు కూడా కొన్ని షేర్లు తీసుకొంటారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించబడటానికి మంచి అవకాశాలు ఉన్నాయనీ శ్రీ సతీష్‌చంద్ర పేర్కొన్నారు.

శ్రీ ఎమ్. తిరుమలరావుగారు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించి ప్రైవేట్ రంగం నుంచి ఒక ప్రతిపాదన వచ్చినదనీ, అయితే అది ఆచరణసాధ్యం కాదనీ ఉప మంత్రి అన్నారు.

ఆయుర్వేద కళాశాల విద్యార్థుల సమ్మె నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 11

కళాశాలలో శిక్షణ సదుపాయాలను ఎక్కువ చేయాలన్న తమ కోరికను ప్రభుత్వ దృష్టికి తేవటానికిగాను నగరంలో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలోని విద్యార్థులు (850 మంది) ఆగస్టు 17వ తేదీ నుంచి నిరవధికంగా సమ్మె సాగించటానికి నిర్ణయించుకొన్నట్టు విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ బి. వీరాస్వామి నేడు ప్రకటించారు.

విద్యార్థుల కోరికలు ఇవి:

1. అవసరమైన అన్ని పరికరాలతో మంచి లేబరేటరీని నెలకొల్పటం. 2. శస్త్ర చికిత్సకు గాను తగినన్ని శవాలు. 3. మైక్రోస్కోపులు 4. మ్యూజియమ్. 5. హెర్బేరియమ్.

పాడి కేంద్రాలు, వాటర్ వర్క్సు, పాల్ట్రీ మ్యూజియం మొదలైన స్థలాలను దర్శించటానికి అధికారికంగా తగిన ఏర్పాట్లు జరగాలనికూడా విద్యార్థులు కోరుతున్నారు. అంటు వ్యాధుల నివారణ హాస్పటల్, కన్సు హాస్పటల్, కేన్సర్ హాస్పటల్‌లో శిక్షణ ఇవ్వాలని కూడా కోరుతున్నారు.

సమ్మె విషయం కళాశాల అధికారులకు తెలియ జేయబడిందనీ, మా కోరికలు తీర్చక పోయినట్లయితే సమ్మె నిరవధికంగా సాగిం చబడుతుందనీ కన్వీనర్ శ్రీ బి. వీరాస్వామి అన్నారు.

అంతర్జాతీయ కోర్టులో పోర్చుగల్ ఫిర్యాదుపై తిరిగి విచారణ

వచ్చే నెల 21 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

దాద్రా, నాగర్ హవేలీల గురించి అంతర్జాతీయ కోర్టుకు పోర్చుగల్ చేసిన ఫిర్యాదుపై విచారణ తిరిగి సెప్టెంబర్ 21 వ తేదీ నాడు ప్రారంభమౌతుందని లోక్‌సభలో విదేశాంగ మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీ ఖాన్ నేడు శ్రీ రామకృష్ణ గుప్తకు చెప్పారు.

కోర్టు ఆదేశించినట్టుగా ఉభయ పక్షాలు తమ తమ వాదాలను బలపరచుకోటానికి అవసరమైన పత్రాలను గాఖలు పరచాయని అన్నారు.

శ్రీ ఛాగ్లా అమెరికాలో భారత రాయబారిగా నియమించబడినారు గనుక ఈ కేసు విషయంలో ఆయన అంతర్జాతీయ న్యాయ స్థానంలో జడ్జిగా ఉంటున్నారా లేదా అని డాక్టర్ సుశీలా నాయర్ అడిగారు.

ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ తాను జడ్జిగా ఉండటానికి అభ్యంతరమేమైనా ఉన్నదా అని శ్రీ ఛాగ్లా కోర్టును అడిగారని, తమకు తెలిసినంత వరకు కోర్టువారు అభ్యంతరం తెల్పినట్టు లేదని. అందుచేత ఆయన జడ్జిగా ఉన్న ట్టేనని అన్నారు.

అహమ్మదాబాద్, ఆగస్టు 10

అహమ్మదాబాద్ టెక్‌స్టైల్ పరిశ్రమ అధ్యర్యాన వచ్చే అక్టోబర్ 10 తేదీన ఇక్కడ జరుగనున్న సాంకేతిక చర్చాగోష్టిని కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ మనూ భాయ్ షా ప్రారంభిస్తారు.

పాండిచేరిలో ఎన్నికలు ప్రారంభం

నూటికి 80 వంతులు పోలింగ్

పాండిచేరి, ఆగస్టు 11

పాండిచేరిలో నేటి నుంచి ఎన్నికలు ప్రారంభమైనాయి. మొత్తం ఓటర్లలో (1, 29, 113) దాదాపు నూటికి 80 వంతుల మంది పోలింగ్‌లో పాల్గొన్నట్టు తెలుస్తున్నది.

ప్రత్యేకించి పారిశ్రామిక ప్రాంతాలలోను, వ్యవసాయ కూలీలప్రాంతాలలోను (కొన్ని చోట్ల నూటికి 95 వంతులు) పోలింగ్ చాలా హెచ్చుగా ఉన్నదట.

39మంది సభ్యులతో కూడిన రాష్ట్ర ప్రజా ప్రతినిధి సభకు మొత్తం 22మంది సభ్యులను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవాలి. స్త్రీలు కూడా ఎక్కువ మంది పోలింగ్‌లో పాల్గొన్నారట కొన్ని చోట్ల పురుషుల్ని కూడా మించి

జబల్‌పూర్, ఆగస్టు 10

నర్మదా నది వరదల ఫలితంగా తిల్వార్ ఘాట్ వద్ద ఒక వంతెన మునిగిపోయి జబల్‌పూర్, నాగపూర్‌ల మధ్య వాహనాల రాకపోకలన్నీ నిలిపి వేయబడ్డాయి.

జిల్లా పరిపాలనలో అధికార వికేంద్రీకరణ

బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 11

ఐదు రోజుల చర్చ అనంతరం పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తుల బిల్లును రాష్ట్ర శాసన సభ ఆమోదించినది.

బిల్లుపై చర్చను పూర్తిచేయటానికిగాను శాసనసభ నేడు రెండుసార్లు సమావేశమైనది. రాత్రి వరకు చర్చలు జరిగాయి. ఇక లెజిస్లేటివ్ కౌన్సిల్ పరిశీలించాలి.

బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సులు ప్రకారం పరిపాలనలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణను ప్రవేశ పెట్టటమే ఈ బిల్లు లక్ష్యం. ప్రజలలో స్వయం సహాయతా భావాన్ని, కార్యోత్సాహాన్ని ప్రోత్సహించి వారిజీవన ప్రమాణాన్ని పెంపొందింప జేయటానికి ఈ బిల్లు తలపెట్టబడినది. దీని ప్రకారం రాష్ట్రం అంతటా జిల్లా స్థాయిలో పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తులు నెలకొల్పబడతాయి. జిల్లా పరిషత్తులు వచ్చిన తర్వాత ప్రస్తుతం ఉన్న జిల్లా బోర్డులు రద్దుచేయబడతాయి.

పంచాయతీ సంఘాలు, సహకార సంఘాలు ఇతర స్వచ్ఛంద సేవా సంఘాల సహకారంతో ప్రస్తుత కమ్యూనిటీ డెవలెప్ మెంట్ కార్యక్రమాల క్రింద సాగుతున్న అభ్యుదయానికి తోడు కొత్తగా నెలకొల్పబడే పంచాయత్ సమితులు అనేక ఇతర విషయాలతో పాటు ఆహారోత్పత్తిని పెంచటం విషయంలోను, విద్య, ఆరోగ్యాభివృద్ధి విషయంలోను, సాంఘిక విద్య, స్త్రీల సాంఘిక సంక్షేమం, సహకారం, కుటీర పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు మొదలైన విషయాలలో కృషి జరుపుతాయి.

జిల్లా పరిషత్తులు పంచాయత్ సమితులు నిర్వహించే కార్యక్రమాన్ని అజమాయిషీ చేసి జిల్లా అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాల్లో ప్రభుత్వానికి అవసరమైన సూచన లందజేస్తాయి.

బిల్లుకు సారథ్యం వహించిన ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి గారు ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో ఇది ఒక ప్రయోగం అని అన్నారు.

కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్యగారు ఆశించిన లక్ష్యానికి పూర్తిగా కాక పోయినా కొంత వరకు ఇది ముందడుగు అని అన్నారు. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు శ్రీ ఎమ్. చెన్నారెడ్డి గారు పంచాయత్ సమితులకు, జిల్లా పరిషత్తులకు ప్రభుత్వం తగినంత ధన సహాయం అందజేయాలని అన్నారు.

నేటి దినం క్లాజు వారీ చర్చ (ఉదయం) 14వ క్లాజుతో ప్రారంభమైనది. నలుగురు కాంగ్రెస్ సభ్యులు ప్రవేశ పెట్టిన సవరణతో క్లాజును సభవారు ఆమోదించారు.

పంచాయత్ సమితిలో సభ్యులుకాకుండా సహకారం, గృహపరిశ్రమలవిషయాల్లో అనుభవజ్ఞులైన ఇద్దరిని సమితి స్థాయీ సంఘంలో(సహకారం, గృహపరిశ్రమలు, స్మాల్ సేవింగ్స్, గ్రామీణ గృహ నిర్మాణం, మద్యనిషేధానికి సంబంధించిన స్థాయీ సంఘం) ఎన్నుకొనటానికి ఆ సవరణ అవకాశం కల్పిస్తున్నది.

15, 16, 17 క్లాజులను చర్చ లేకుండానే సభవారు ఆమోదించారు.

18వ క్లాజును శ్రీ బి. ఎల్లారెడ్డి (కమ్యూనిస్టు) ప్రతిపాదించిన సవరణ డివిజన్‌లో ఓడిపోయినది. భూముల స్వాధీన చట్టం క్రింద ఆయాప్రాంతాలలోని పంచాయత్ సమితులను ప్రజోపయోగార్థం అవసరమయ్యే భూములను స్వాధీనం చేసుకోవటానికి హక్కు ఇవ్వబడాలని

(మిగతా 4వ పేజీలో)

సమితిలో చైనా ప్రాతినిధ్యం

బ్రిటన్ వ్యతిరేకిస్తుందట

లండన్, ఆగస్టు 11

సెప్టెంబర్ 15వ తేదీనుంచి న్యూయార్కులో ప్రారంభం కానున్న ఐక్యరాజ్య సమితి సమావేశంలో సమితిలో చైనా ప్రవేశానికి సంబంధించి వచ్చే విషయాన్ని బ్రిటన్ వ్యతిరేకించబోతున్నట్టు ఒక అధికార ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు.

చైనా ప్రవేశానికి సంబంధించిన విషయాన్ని సమితి వచ్చే సమావేశంలో యథాప్రకారంఇంకా వ్యతిరేకించదల్చుకొన్నట్టు బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాలు ఇంతకు ముందే వెల్లడించి ఉన్నాయి.

భారత దేశం అయితే చైనా ప్రవేశం విషయాన్ని సమితి ఎజెండాలో ఉంచాలని ఇంతకు ముందే కోరి ఉన్నది.

సమితి ఈ విషయాన్ని పరిశీలించాలని భారత దేశం గత సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సారథ్య సంఘం త్రోసి వేసినది.

సారథ్యం సంఘంలో భారత దేశం ప్రతిపాదించిన తీర్మానాన్ని బ్రిటన్ అప్పుడు వ్యతిరేకించినది.

ఇతర పార్టీలతో ఎన్నికల ఒప్పందాలు

అధిష్ఠానవర్గంతో చర్చలకై రేపే శ్రీశంకర్ ఢిల్లీ ప్రయాణం

త్రివేండ్రం, ఆగస్టు 11

కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వారితో రానున్న ఎన్నికలకు సంబంధించిన విషయాలను గురించి చర్చించటానికిగాను కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ ఈ నెల 13వ తేదీన ఢిల్లీ వెళ్ళవచ్చు.

ప్రజాసోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్ మున్నగు పార్టీలతో ఎన్నికల ఒప్పందాలు చేసుకునే విషయమై శ్రీ శంకర్ పార్లమెంటరీ బోర్డు వారితో చర్చించగలరని కె. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ హెన్రీఆస్టిన్ నేడు పి.టి.ఐ. విలేఖరికి తెలియ జేసారు.

కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఇవ్వనున్న ఆదేశాల దృష్ట్యా ఎన్నికల విషయాలను చర్చించటానికిగాను కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం ఈ నెల 23వ తేదీన ఎర్నాకులంలో జరుగుతుందని డాక్టర్ ఆస్టిన్ తెలియజేసారు.

ఇంజనీర్‌కు జామీన్ నిరాకరణ

విజయవాడ హత్య కేసు

విజయవాడ, ఆగస్టు 11

విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీబి. గజపతిరావునాయుడు పెట్టుకున్న జామీను దరఖాస్తును విజయవాడ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేడు కొట్టి వేశారు.

నిన్న ఉదయం శ్రీ గజపతిరావు నాయుడు భార్య కమలమ్మ రివాల్వర్ గుండు తగిలి చని పోయినది. అమెహత్య సందర్భంగానే శ్రీ నాయుడును పోలీసులు అరెస్టు చేసారు. పోలీసులు దర్యాప్తులు జరిపి, ఛార్జిషీటు దాఖలు చేసే లోగా శ్రీ నాయుడును సబ్‌జైల్ లో నిర్బంధించాలని ఉత్తర్వు చేశారు.

అరెస్టుచేసిన సమయానికి శ్రీ నాయుడు సారా మత్తులో ఉన్నారని, అతని గదిలో ఖాళీ విస్కీ సీసాలు దొరికినవని పోలీసులు అన్నారు. శ్రీ నాయుడుకు సారా పర్మిట్ ఇవ్వబడ లేదని కూడా వారు తెలియ జేసారు.

స్థానిక కాలేజీలో చదువుకొంటున్న నాయుడు కూతురు ఉమామహేశ్వరి వాఙ్మూలాన్ని కూడా మేజిస్ట్రేటు రికార్డు చేసుకున్నారు.

(రెండవ పేజీ కూడా చూడండి)

సిపాయి హత్య

కలకత్తా, ఆగస్టు 11

నేటి ఉదయంఇక్కడ ఎస్ప్లనేడ్‌లోని ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీల డైరెక్టర్ కార్యాలయంలో డ్యూటీలో ఉన్న ఒక సిపాయి తుపాకిగుళ్లు తగిలి చచ్చి పడి ఉన్నాడు. సిపాయి పేరు ధర్మానంద్; ఒకటిన్నర సంవత్సరాలుగా అక్కడ పని చేస్తున్నాడు.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, ఆగస్టు 11

నేటి ప్రారంభ ధర	32.16
నేటి ముగింపు ధర	32.09

అఫ్ఘనిస్తాన్‌తో వాణిజ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11

దాదాపు 15రోజుల సంప్రదింపుల అనంతరం నేడిక్కడ భారత, అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య ఒక కొత్త వాణిజ్య ఒడంబడిక జరిగినది.

పాత ఒడంబడిక గత జూలై 21వ తేదీతో అంతమైనది. కొత్త ఒడంబడిక అదే తేదీన అమలులోనికి వస్తుంది.

ఉభయదేశాల మధ్య జరిగే వాణిజ్యంలో హెచ్చుతగ్గులు లేకుండా చూడటానికి, ఇండియా ద్వారా అఫ్ఘనిస్తాన్ తన సరుకులను ఇతర దేశాలకు పంపుకొనటానికి ఒడంబడికలో అవకాశం కల్పించారు.

ఒడంబడికపై అఫ్ఘనిస్తాన్ తరఫున అఫ్ఘన్ ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ యూసోగే, భారత ప్రభుత్వం తరఫున వాణిజ్య పరిశ్రమల శాఖ ఎడిషనల్ సెక్రటరీ శ్రీ కె. బి. లాల్ ఇందుకు సంబంధించిన పత్రాలను ఒకరి కొకరు అందజేసుకొన్నారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించటమే ఉభయ దేశాల వాంఛ అని ఒడంబడికలో పునరుద్ఘాటించారు. ఇందుకు దోహదం చేయగల ప్రత్యేక చర్యలను గైకొనటం జరుగుతుందని కూడా ఒడంబడికలో పేర్కొన్నారు.

లావోస్ పోరాటం

సానూవా ఉత్తర లావోస్, ఆగస్టు 10

కమ్యూనిస్టులైన తిరుగుబాటుదారులు ఆక్రమించిన స్థానాలన్నింటినీ (ఒకటి తప్పించి) లావోస్ రాయల్ సైన్యాలు తిరిగి వశపరచు కొన్నాయి

ఆగ్నేయాసియా మధ్య ప్రాంతమైన ఇక్కడ యుద్ధ వాతావరణాన్ని చూడటానికి ప్రథమంగా చేరిన రాయిటర్ విలేఖరి పై వార్తను తెలియజేసాడు.

లావోస్ సైన్యాలలో 30 మంది మరణించారనీ, మరి 70 మంది గాయపడటం గాని, కనిపించక పోవటంగా జరిగినదని సేనాధిపతి రాయిటర్ విలేఖరితో అన్నారు.

కాస్ట్రో ప్రభుత్వాన్ని కూల ద్రోయటానికి విఫల ప్రయత్నం

హవానా (క్యూబా), ఆగస్టు 10

ఫైడల్ కాస్ట్రో ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి జరిగిన ఒక కుట్రను దేశవ్యాప్తంగా అనేక మందిని అరెస్టు చేయటం ద్వారా ప్రభుత్వం విఫలం చేసినదని నేడు ఒక ప్రతినిధి చెప్పారు. డాక్టర్ కాస్ట్రో మరణించారని,

టిబెట్ సంఘటనల దృష్ట్యా ఉత్తర సరిహద్దు రక్షణ

నేపాల్ ఇక అలక్ష్యం చేయదని ప్రధాని కొయిరాలా ప్రకటన

ఖాట్మండూ, ఆగస్టు 11

టిబెట్‌లో ఇటీవల సంభవించిన రాజకీయ పరిణామాల దృష్ట్యా ఉత్తర సరిహద్దు విషయాన్ని నేపాల్ ఇక ఏమాత్రం అలక్ష్యంతో చూడటానికి వీలులేదని ప్రధాని బి. పి. కొయిరాలా నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

ఈ పరిణామాలు సంభవించ నంతవరకు ఉత్తర సరిహద్దు రక్షణ విషయంలో నేపాల్ అంత శ్రద్ధ వహించలేదనీ, ఇక మీదట మట్టుకు ఆ విధంగా ఉండటానికి వీలులేదనీ ఆయనఅన్నారు. 'చారిత్రికంగా చెప్పాలంటే టిబెట్ పై ఒక విధంగా నేపాల్ సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేది. టిబెట్‌లో ఇటీవల వచ్చిన మార్పులు, 1956లో చైనా, నేపాల్ ఒడంబడిక జరగటానికి పూర్వం టిబెట్ ప్రతియేటా నేపాల్‌కు కొంత కప్పం చెల్లిస్తూ ఉండేది''అని అన్నారు శ్రీ కొయిరాలా.

నేపాల్ కొత్త రక్షణ బడ్జెట్‌లో వ్యయాన్ని 14 శాతం పెంచటాన్ని గూర్చి వివరిస్తున్న సందర్భంలో శ్రీ కొయిరాలా ఈ విషయాలు వెల్లడించారు.

సరిహద్దు కాల్పుల విరమణకు కృషి

ఈ నెల 17 వ తేదీన చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పదే పదే జరుగుతున్న కాల్పుల సంఘటనలను అంతమొందించటానికి మార్గాలను అన్వేషించటానికి గాను పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఈ నెల 17 వ తేదీన చర్చలు జరుపుతారు.

'ఇండో చైనా కమిషన్ మళ్ళీ పని చెయ్యాలి'

ఉత్తర వియత్నాం విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 11

లావోస్ పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించినదని ఉత్తర వియత్నాం ప్రభుత్వం భావిస్తున్నదని మాస్కోలోని ఉత్తర వియత్నాం రాయబారి ప్రకటించినట్టు సోవియట్ వార్తా సంస్థ "టాస్" నేడు ఇక్కడ వెల్లడించినది.

లోవోస్ పరిస్థితికి మూల కారణం అమెరికన్ సామ్రాజ్యవాదుల జోక్యమేనని, వారు లావోస్‌ను అమెరికన్ సైనిక స్థావరంగా చేసుకొనటానికి ప్రయత్నిస్తున్నారని ఉత్తర వియత్నాం రాయబారి సూన్ బింగ్ టాంగ్ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు. దీని వల్లనే ఉత్తర వియత్నాం రిపబ్లిక్ భద్రతకు ముప్పు వస్తున్నదని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

ఓరియంట్ రాష్ట్రంలోని సాంటియాగో పట్టణం తిరుగుబాటు దార్ల కైవసమైనదని డోమినికన్ రిపబ్లిక్ రేడియో చేసిన ఒకప్రకటనను అధ్యక్ష భవనం ప్రతినిధి ఒకరు ఖండించారు.

చికారి నామ సంవత్సరం
బుధవారం, ఆగస్టు 12, 1959
శ్రావణ శుద్ధ అష్టమి
అష్టమి ఉ॥ 8-48
నిశాఖ మ॥ 12-46
వర్జ్యం సా॥ 4-29 తె॥ 5-59 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

బుధవారం, ఆగస్టు 12, 1959

విద్యా విధానం

విద్యా సౌకర్యాలకు, ఉద్యోగావకాశాలకు గల సంబంధాన్ని గుర్తించటం అతి ముఖ్యమని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ శ్రీ మౌలీ ఇటీవల ఢిల్లీలో జరిగిన విద్యా మంత్రుల సమావేశంలో ఉద్ఘాటించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చటానికి ప్రధాన కారణం పై విషయాన్ని గుర్తించక పోవటమే నంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి వ్యక్తికీ ఉద్యోగం లభించేటట్టుగా విద్యా విధానాన్ని సంస్కరించటానికి ఇంతవరకు ఎట్టి చర్యలు తీసుకోలేదు. దీని వల్ల విద్యావంతులలో నిరుద్యోగత, ప్రత్యేకించి గ్రామీణ నిరాశానిస్పృహలు వ్యాపించటమే గాక, విద్యా సౌకర్యాలు కూడా వృథా అవుతున్నాయి. రెండవ ప్రణాళికలో కూడా ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి తగిన ఏర్పాట్లు జరగ లేదు. తృతీయ ప్రణాళికలోనైనా ఈ విషయంలో శ్రద్ధ వహించగలరని ఆశిస్తున్నాం.

ఇకముందు విద్యావిధానం దేశం సాధించ దలచిన ఆర్థిక, సాంఘిక లక్ష్యాలకు అనుగుణ్యంగా ఉండాలంటే, దానిని పూర్తిగా సంస్కరించ వలసి ఉంటుంది. మొట్ట మొదట్ల అసలు ప్లానింగ్ కమిషన్ వారు ఏ ఏ రకాల ఉద్యోగాలకు ఎంతెంత సిబ్బంది అవసరమో నిర్ణయించి, ఆ ప్రకారం సెకండరీ విద్యా విధానాన్ని, ఉన్నత విద్యా విధానాన్ని మార్పు చేయవలసి ఉంటుంది. తృతీయ ప్రణాళికలో విద్యా విధానాన్ని గూర్చి ఆలోచించేటప్పుడు ప్లానింగ్ కమిషన్, ప్రభుత్వం పై సూత్రానికి ప్రాధాన్యం ఇవ్వక తప్పదు. అసాధారణ ప్రతిభావంతులకు మాత్రమే ఉన్నత విద్యా సౌకర్యాలను సమితం చెయ్యటం ద్వారా విశ్వవిద్యాలయాలలో రద్దీని తగ్గించాలని, సెకండరీ విద్యను పూర్తి చేసినట్లయితే సులభంగా జీవనోపాధి లభించేటట్లుగా సెకండరీ విద్యా విధానాన్ని సంస్కరించి, సాధారణంగా విద్యార్థులలో చాలా మంది స్కూలు ఫైనల్ కాగానే విద్యాభ్యాసాన్ని ముగించేటట్లు చూడాలని డాక్టర్ శ్రీమాలీ అన్నారు. ఇది హర్షదాయకమే. సెకండరీ విద్యా విధానాన్ని తగు విధంగా సంస్కరించినట్లయితే, అందులో బోధనా విషయాలను మార్చి పెట్టలేకపోతే, ఉద్యోగం దొరక దేమోనన్న భయం వల్ల ఉన్నత విద్య నభ్యసించగోరే వారు సెకండరీ విద్యతోనే విద్యాభ్యాసాన్ని చాలిస్తారు. అప్పుడు విశ్వవిద్యాలయాలలో రద్దీ తగ్గటం తప్పదు. తృతీయ ప్రణాళికా కాలంలో కనీసం నూరింట ఏభై సెకండరీ పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చాలని విద్యా మంత్రుల సమావేశం చేసిన సూచన సముచితమే.

ఇక పోతే, ప్రాథమిక విద్య. దేశంలో పిల్లలందరికీ ఉచిత ప్రాథమిక విద్యా సౌకర్యాలను కల్పించటం ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించటం అన్నది ప్రభుత్వం నెరవేర్చవలసిన బాధ్యతలలో అతి ముఖ్యమైనది. నిజానికి, రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలలో ఇదొకటి. కాని ఈ బాధ్యతను ఇంత వరకు ప్రభుత్వాలు నిర్వర్తించ లేక పోయినవి. తృతీయ ప్రణాళికలో నైనా ఈ లక్ష్యాన్ని సాధించాలని విద్యా మంత్రులు తీర్మానించారు. 1965-66 నాటికి దేశంలో 6-11 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ నిర్బంధంగా ప్రాథమిక విద్యా బోధన జరిగేటందుకు ఏర్పాట్లు జరగాలని విద్యా మంత్రులు పునరుద్ఘాటించారు. ఇందుకు గాను ఒక కార్యక్రమాన్ని తయారు చెయ్యటానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఇదివరకే పూనుకొన్నది. ద్వితీయ ప్రణాళికాంతం నాటికి దేశంలో 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలు 337 లక్షల మంది ప్రాథమిక తరగతులలో చేరగలరని అంచనా. తృతీయ ప్రణాళికలో ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని పూర్తిగా అమలు జరపాలంటే, విద్యార్థుల సంఖ్య మూడు రెట్లు పెరుగుతుంది. కొత్తగా చేరే వారిలో ఎక్కువ మంది బాలికలు ఉంటారు. ఇంత పెద్ద ఎత్తున విద్యా బోధన జరపటానికి తగినంత డబ్బును కేటాయించటంతో పాటు, ఉపాధ్యాయుల కొరత ఏర్పడ కుండా కూడా చూసుకోవలసి ఉంటుంది. 40 మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున అంచనాలు వేసినప్పటికీ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి 6.34 లక్షల మంది ఉపాధ్యాయులను నియమించవలసి ఉంటుందని అంటున్నారు. విద్యా మంత్రులు నిర్ణయించినట్టుగా, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా సౌకర్యాల కార్యక్రమాన్ని తృతీయ ప్రణాళిక ఆరంభంలోనే ప్రారంభించాలంటే, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటానికి ఇప్పటి నుంచీ ఏర్పాట్లు చేయవలసి ఉంటుంది.

కేరళ రాష్ట్రంలో ప్రశాంతత

శ్రీ వి. శంకర్ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 10

కేరళ రాష్ట్రంలో పరిస్థితులు త్వరితగతిని కుదుట పడుతున్నట్టు తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. శంకర్ నేడు ఇక్కడ అన్నారు.

శ్రీ శంకర్ త్రివేంద్రం నుంచి ఢిల్లీకి తిరిగి వెడుతున్నారు.

మామ్మూలు పనిమీద త్రివేంద్రం వెళ్ళానని అయితే కేరళ రాజధానిలో ఉన్నపుడు గవర్నర్‌కు కొన్ని సలహాలను మాత్రం ఇచ్చానని ఆయన అన్నారు.

గవర్నర్ సలహాదారుగా నియమిస్తారనే వదంతులపై వ్యాఖ్యానించటానికి ఆయన నిరాకరించారు.

కొద్ది సేపు ఇక్కడ విమానాశ్రయంలో గడిపి తర్వాత రైలులో ఆయన ఢిల్లీ వెళ్ళారు.

భార్యను రివాల్వర్‌తో కాల్చి చంపిన ఇంజనీర్ అరెస్టు

విజయవాడలో దారుణ హత్యా సంఘటన

విజయవాడ, ఆగస్టు 11

ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. గజపతిరావు నాయుడు నిన్న ఉదయం స్వగృహంలో భార్యను రివాల్వర్‌తో కాల్చి చంపాడు.

ఉదయం ఆరుగంటలకు హత్య జరిగినది. శ్రీ నాయుడు భార్య పేరు కమలమ్మ. ఆమె వయస్సు 45 సంవత్సరాలు. శ్రీ నాయుడు దంపతులకు ఏడుగురు ఆడపిల్లలు, ముగ్గురు మొగపిల్లలు ఉన్నారు.

హత్యకు ఆయుధంగా ఉపయోగపడిన పాయింటు మూడు రెండు రివాల్వర్‌ను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు. ఆమె శరీరం వెనుక తూటా దెబ్బ తగిలినది. ఒక తూటా శరీరంలోనే దొరికినది. రివాల్వర్‌లో రెండు తూటాలు కాళీగా ఉన్నాయి. ఇంకా ఉపయోగించని తూటాలు నాలుగు ఉన్నాయి. రివాల్వర్‌తో వెనుకనుంచి గాల్చినట్టు పోస్టుమార్టమ్ పరీక్షవల్ల తెలిసినది.

రివాల్వర్‌తో కాల్చటం వల్ల హత్య జరిగినట్టు పంచాయతీదార్లు తీర్పు నిచ్చారు.

హంతకుని ఇంట్లో రెండు ఖాళీ విస్కీ సీసాలు దొరికాయి. నిందితుని కడుపులో పదార్థం వైద్యపరీక్షకు పంపబడినది.

శ్రీ నాయుడును పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారు.

డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎన్. రామచంద్రన్ దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ నాయుడు ఉపయోగించిన మరొక తూటా గురి తప్పి ఎదురుగా ఉన్న గోడకు తగిలినట్టు తెలుస్తున్నది. రెండవ తూటా గోడకు తగిలినదనటానికి నిదర్శనంగా పడమటి వైపు గోడ మీద గుర్తు ఉన్నది.

శ్రీ నాయుడు దంపతులు చాలా కాలంగా అడపా దడపా పోట్లాడుకుంటూండే వారని తెలుస్తున్నది. భర్త "ప్రవర్తనకు" భార్య చీదరించుకొనటం పోట్లాటకు కారణమని భావిస్తున్నారు.

తొమ్మిదవ తేదీరాత్రి శ్రీ నాయుడు పూర్తిగా తాగాడని, ఆ రాత్రంతా భార్యాభర్తలు పోట్లాడు కొంటూనే ఉన్నారట. ఉదయం 6 గంటలకు భార్యా, భర్తల మధ్య నిన్న ఉదయం ఆరు గంటలకు మళ్లీ మాటా మాటా పెరిగింది. శ్రీ నాయుడు వెంటనే రివాల్వర్ ప్రయోగించి రెండుతూటాలు ప్రేల్చాడు. ఒకటి వెనుకనుంచి తగలటంవల్ల ఆమె వెంటనే మరణించినది.

శ్రీ నాయుడు నివసిస్తున్నది ప్రభుత్వ భవనం. ఇరుగు పొరుగు ఇండ్లు కూడా ప్రభుత్వం నిర్మించిన క్వార్టర్లే. 8 రాల్వర్ ప్రేలుడు జరిగిన తర్వాత ఇంట్లో పిల్లా జెల్లా పెద్దగా కేకలు పెట్టారు. ఇరుగు పొరుగు ఇండ్లల్లో నివసించే అధికారులు, వారి కుటుంబాలు వెంటనే హత్యాస్థలానికి పరుగెత్తి వచ్చారు. రక్తపు మడుగులో శ్రీమతి కమలమ్మ మృత కాయం వారికంట పడినది. ఇంతలో పోలీసులుకూడా వచ్చారు.

హత్యాసంఘటనను శ్రీ నాయుడు మూడవకూతురు స్వయంగా చూసినది. మూడవ కూతురు దగ్గర పోలీసులు వాంఙ్మూలం తీసుకొన్నారు.

శ్రీ గజపతిరావు నాయుడు వయస్సు 52 సంవత్సరాలు.

హత్యాసంఘటన పట్టణంలో తీవ్ర సంచలనం కలిగించినది.

ఫ్రీ ఇంజనీరింగ్ కోర్సులో స్థానాలు

హైదరాబాద్, ఆగస్టు 11

ఆంధ్ర ప్రాంతంలో ఫ్రీ ఇంజనీరింగ్ కోర్సులో తెలంగాణా విద్యార్థుల కోసం కొన్ని స్థానాలు ఉన్నాయి. ఆప్షనల్ సబ్జెక్టులతో నూటికి 70 లేక అంతకు మించి మార్కులు వచ్చినవారు హైదరాబాద్‌లో అడ్మిషన్ దొరకని వారు, ఆంధ్ర ప్రాంతంలోని ఏకళాశాలలో నైనా చేరగోరే వారు మాత్రమే దరఖాస్తులు పంపుకోవాలి. దరఖాస్తులు "ప్రిన్సిపాల్, ఇంజనీరింగ్ కాలేజి. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్" చిరునామారు పంపవలెను. దరఖాస్తుతో పాటు మొదట తమ సర్టిఫికేట్లను రిజిస్టర్ చేయించుకొన్నప్పుడు ఇచ్చిన రిజిస్ట్రేషన్ నెంబర్ కూడా పేర్కొనవలెను.

బెంగాల్ ఆహార సలహా కమిటీ నుంచి ప్రతిపక్ష సభ్యుల రాజీనామా

కలకత్తా, ఆగస్టు 10

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా ఆహార సలహా సంఘంలోని ప్రతిపక్ష సభ్యులు 16 మంది రాజీనామా చేశారు. పి.ఎస్.పి. సభ్యులు మాత్రం రాజీనామా చేయలేదు.

కత్తితో బెదిరించి, చేతి గడియారాల దోపిడీ

సికింద్రాబాద్‌లో ఇద్దరి అరెస్టు

సికింద్రాబాద్, ఆగస్టు 10

కత్తితో బెదిరించి చేతిగడియారాలను దొంగిలించిన ఇద్దరిని సికింద్రాబాద్ పోలీసులు అరెస్టు చేసారు.

డాక్టర్ కోదండ రామయ్య, మరో డాక్టర్ మారేడుపల్లిలోని ప్రభుత్వ సాంకేతిక కళాశాల సమీపంలో ఒక కొండపై విశ్రాంతి తీసుకొంటుండగా పెద్ద నరసయ్య, చిన్న నరసయ్య అను ఇద్దరు దొంగలు కత్తి చూపి బెదిరించారనీ, భీతావహులైన డాక్టర్లు వెంటనే చేతి గడియారాలను దుండగులకు సమర్పించి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కు పరుగెత్తి ఫిర్యాదు చేసారనీ తెలుస్తున్నది.

పోలీసులు వెంటనే ఒక వల పన్ని దొంగలను పట్టుకొన్నారు. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ హనుమంత నాయుడు నాయకత్వాన దర్యాప్తు జరిగినది. జైల్ స్ట్రీట్ వద్ద గడియారాలను అమ్ముతుండగా పోలీసులు దొంగలను పట్టుకొన్నారు.

డాక్టర్లకు గడియారాలు, పోలీసులకు పరువు దక్కినవి.

సంపాదకలేఖలు

దొంగవ్యాపారం

ఆర్యా!

బోధన్ తాలూకాలో రసాయనిక ఎరువులు దొరకక రైతులు బాధపడుచున్నారు. కేవలం 224 పౌనుల బస్తా అమోనియా సల్ఫేట్‌ను 48 రూపాయల చొప్పున ప్రయివేటు వ్యాపారస్తులు అమ్ముచున్నారు. అసలు ఈ రసాయనిక ఎరువులు దొంగ వ్యాపారాలకు ఎక్కడ నుండి లభిస్తున్నాయి. అగ్రి కల్చరల్ గోదాములనుండి రాత్రులవేళ అందించబడుతోందని చెప్పుకొంటున్నారు. సి. ఐ. డి. శాఖవారు నిద్రపోతున్నారా? దొంగ వ్యాపారానికి ప్రోత్సహించే ప్రభుత్వ ఆఫీసర్లపై చర్యతీసుకొని సకాలంలో పై ఎరువులు కంట్రోల్ రేటుకు రైతులకు సరఫరాచేసి, ప్రయివేటు వ్యాపారస్తులు అమోనియం సల్ఫేటు మున్నగు రసాయనిక ఎరువులు అమ్మకూడదని నిషేధించాలి. నిషేధాన్ని ధిక్కరించిన వారిని కఠినంగా శిక్షించటానికి చట్టం రూపొందించ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వేమూరి బాలయ్య,
కార్యదర్శి,
బోధన్ తాలూకా రైతు సంఘం.

చేనేత గుడ్డలకు "క్వాలిటీ మార్కు" వేయటానికి పథకం

మద్రాసు, ఆగస్టు 11

ఇకనుంచి విదేశాలకు ఎగుమతులు చేసేచేనేతగుడ్డలను "సర్టిఫై" చేసి 'క్వాలిటీ మార్కు" వేయటానికి అఖిల భారత హ్యాండ్‌లూమ్ బోర్డు ఇక్కడ ఒక పథకాన్ని సిద్ధపరుస్తున్నది. ఈపథకం అమలు పరచినట్టయితే విదేశవర్తకులకు, ఎగుమతి దారులకు మధ్యసమ్మతం ఏర్పడటానికి అవకాశం ఉంటుంది.

మంత్రిగారి సోదరుడనని చెప్పి మోసాలు:

చిత్తూరు జిల్లా వ్యక్తికి కఠిన శిక్ష

విజయవాడ, ఆగస్టు 11

నరసింహారెడ్డి అనే మారు పేరుతో ఆహార మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సోదరుడనని చెప్పి వారం రోజుల పాటు కులాసాగా కాలక్షేపం చేసిన రామచంద్ర అనే యువకుడు మోసం చేసిన నేరానికి గాను నిన్న 6 మాసాల కఠిన శిక్ష పొందాడు.

చిత్తూరు జిల్లా వాస్తవ్యుడైన రామచంద్ర తన రైల్వే టిక్కట్టు, పర్సు, ఎల్ జీ కూడా ఎక్కడో పోయాయని, తనకు డబ్బు సహాయం చేసినట్టయితే హైదరాబాద్ వెళుతూనే తిరిగి పంపిస్తానని చెప్పి డబ్బు కాజేస్తూ ఉండేవాడట. తాను వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సోదరుడనని కూడా ఆయన చెప్పాడట.

ఆయన ఎత్తు కొంతకాలం పాటు బాగానే పనిచేసినది. ఉన్నత ప్రభుత్వాధికారులు, ఇతరులు తమ పరోక్షాన, "మంత్రిగారి తమ్ముని గౌరవానికి" తగిన విధంగా ఆర్థిక సహాయం చేశారు. కాని పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్‌కు మాత్రం అనుమానం కల్గినది. తాను గ్రాడ్యుయేటునని చెబుతున్న "మంత్రిగారి తమ్ముడు" ఇంగ్లీషులో మాట్లాడుతున్నప్పుడు తటపటాయించటం ఆయన అనుమానాన్ని మరింత దృఢపరచినది. వెంటనే ఆయన రామచంద్రపై ఒక కన్ను వేసి ఉంచి ఒక రోజున సబ్ కలెక్టర్‌ను ఆర్థిక సహాయం కోరుతుండగా ఆయనను అరెస్టు చేశారు.

లావోస్ సమస్య పట్ల ఇండియా వైఖరి

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

లావోస్‌లో జరుగుతున్న సంఘటనల నిజపరిస్థితిని నిర్ణయించటానికి కొంత మంది స్వతంత్ర పరిశీలకులను పంపాలని లావోస్ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరినట్టు పత్రికలలో వార్తలు పడినప్పటికీ అలాటిదేమీ జరగలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో అన్నారు.

శ్రీనాథ్‌పాయ్ అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తున్న సమయంలో ఆయన ఆ విధంగా అన్నారు.

లావోస్ పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునర్నియమించ రాదని బ్రిటన్ ఖండితంగా చెప్పినదా అని శ్రీ పేంబారువా అడిగిన మరో అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని ఈవిషయంలో ఖండితంగా అనేదేమీ టుండదని అన్నారు. ఉభయ అధ్యక్షులు (బ్రిటన్, రష్యన్ విదేశాంగ మంత్రులు) ఒక మార్గం కనిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. వారు ఏదో ఒకదృక్పథాన్ని ప్రదర్శించవచ్చు కాని లావోస్ ప్రభుత్వం అంగీకరిస్తే తప్ప పర్యవేక్షక సంఘం పునర్నిర్మాణం సాధ్యం కాదని భారత ప్రభుత్వానికి తెలియచేశారు. కాని లావోస్ ప్రభుత్వం అంగీకరించినప్పుడు, ఇతరులు అంగీకరించక పోయే పరిస్థితులుకూడా ఏర్పడ వచ్చునని ఆయన అన్నారు.

అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని పునర్నియమించటమే లావోస్‌లో ప్రస్తుత ఉద్రిక్తత పరిష్కారానికి ఏకైక మార్గమని ఆయన అన్నారు.

బొంబాయి, ఆగస్టు 10

అవినీతిని సమాజమే ఎదుర్కొగలదు గనుక ప్రజలు స్వయంగా అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన రాం నేడు అన్నారు.

పాండిచేరిలో పీపుల్స్ ఫ్రంట్ అభ్యర్థి విడుదల

పాండిచేరి, ఆగస్టు 10

నేరవిచారణ సందర్భంలో జైల్‌లో నిర్బంధించ బడిన శ్రీ ఎస్. రామలింగం నేడు జామీన్‌పై విడుదలైనారు.

న్యాయనిర్వహణశాఖ సాహార్దతవల్లనే తనకు విడుదల లభించినదని ఆయన అన్నారు.

పాండిచేరిలోని బెహూర్ నియోజక వర్గంనుంచి ఆయన పీపుల్స్ ఫ్రంట్ టిక్కట్టుపై ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

పాండిచేరిలో కాంగ్రెసేతర అభ్యర్థులను జైలులో పెడుతున్నారని ఇటీవల పార్లమెంట్‌లో శ్రీమతి రేణుచక్రవర్తి విమర్శించారు.

డి. ఎమ్. కె. పీపుల్స్ ఫ్రంట్ అభ్యర్థులు మరికొందరుకూడా నేడు జైళ్ళనుంచి జైటకు వచ్చారు

సినిమా సమీపంలో ప్రేలుడు ప్రమాదం

8 మందికి గాయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

చాందనీ చౌక్‌లో ఒక సినిమాహాలు బయట నిన్న రాత్రి సంభవించిన ప్రేలుడు ప్రమాదంలో ఒక పోలీసు కానిస్టేబుల్ తోసహా మొత్తం 8 మంది గాయపడ్డారు.

రెండవ ఆట ప్రారంభం కానున్న సమయంలో సుమారు 9 గంటల సమయానికి ఈ ప్రమాదం జరిగినది.

దర్యాప్తులు జరపటానికిగాను పోలీసులు గాయపడిన వారిలో ఒకడిని అరెస్టు చేశారు.

తన పేరు వినోద్ అని చెప్పిన ఆ యువకుడు ఏదో ఒక వస్తువును గిరవాటు వేయటం చూసినట్టు పోలీసులు చెబుతున్నారు.

కాలేజి సీట్లు కేటాయింపు:

ప్రాంతీయ సంఘం సిఫార్సులు యథాతథంగా అమలు

రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 11

తెలంగాణాలోని వృత్తి కళాశాలలో విద్యార్థుల సెలక్షన్ పద్ధతిని గురించి తెలంగాణా ప్రాంతీయ సంఘంచేసిన సిఫార్సులను "వ్యక్తిగతంగా నేను వాటితో అంగీకరించనప్పటికీ," అమలు పరచటం జరుగు తున్నదని అసెంబ్లీలో ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రకటించారు.

ప్రాంతీయ సంఘం సిఫార్సులను అమలు పరిచే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ 74 వ నిబంధన ననుసరించి శ్రీ సుధర్శనరావు ప్రవేశపెట్టిన ఒక తీర్మానంలో ప్రీమెడికల్ కోర్సులోను, మెడికల్ కళాశాలలలోను ప్రవేశాలనివ్వటానికి ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు సిద్ధపరచిన నిబంధనలు ప్రాంతీయ సంఘం సిఫార్సులకు అణుగుణ్యంగా లేవని అన్నారు. తీర్మానంపై ప్రకటన చేస్తూ ముఖ్య మంత్రి సిఫార్సులను ప్రభుత్వం యథాతథంగా అంగీకరించినదని, అలాగే ఉత్తర్వులు కూడా జారీ చేయబడినాయని అన్నారు. సిఫార్సుల మంచి చెడ్డలతో నిమిత్తంలేకుండా, ప్రాంతీయ సంఘం ఇష్టాన్ననుసరించి వాటిని అంగీకరించామనీ ఆయన అన్నారు.

మార్కులమెరిట్‌తోపాటు ఎక్స్ట్రా కంకులర్ ఆక్టివిటీస్ లాటి ఇతర యోగ్యతలను కూడా పరిశీలించే ఆంధ్ర ప్రాంతంలోని పద్ధతే ఉత్తమమైనదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సు ప్రకారం నూటికి 80 స్థానాలు రిజర్వేషన్ క్రిందకు వస్తాయి. 20 స్థానాలు మాత్రమే సాధారణ విద్యార్థుల పోటీకి మిగులుతాయి. అంటే ప్రతిభావంతులైనప్పటికీ అనేక మంది విద్యార్థులకు ప్రవేశం నిరాకరించ బడుతుందన్న మాట. వైద్య కళాశాలలలో రిజర్వేషన్‌లో స్త్రీలకు నూటికి 30 స్థానాలు, వెనుకబడిన తరగతులకు 18, షెడ్యూల్డు తరగతులకు 16 స్థానాలు కేటాయించబడినాయి. ఇవికాక సాధారణ విద్యార్థులకోసం కేటాయించబడిన స్థానాలకు సైతం మెరిట్ ప్రకారం వీరు పోటీచేయవచ్చు.

ఈ లోపాన్ని సచివాలయం వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చారని ముఖ్య మంత్రి అన్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ దీని పట్ల ఆక్షేపణ కూడా తెల్పినది. అయినప్పటికీ ప్రాంతీయ కమిటీ సిఫార్సుల ప్రకారమే వ్యవహరించాలని ఆయా విద్యా సంస్థలకు సంబంధించిన అధికారులను ప్రభుత్వం ఆదేశించినదని ముఖ్య మంత్రి అన్నారు.

ముఖ్య మంత్రి ప్రకటన తర్వాత డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఏదో చెప్పబోయారుకాని 74వ నిబంధన క్రింద తీసుకొనిరాబడిన తీర్మానంపై చర్చకు అవకాశంలేదని స్పీకర్ ఆయన మాట్లాడటానికి అనుమతి నిరాకరించారు.

కెరళలో కేంద్ర జోక్యం పట్ల ఎ.ఐ.టి.యు.సి. విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

కేరళలో కేంద్రం జోక్యం ప్రజాస్వామ్య విరుద్ధమని ఎ. ఐ. టి. యు. సి. నేడు విమర్శించినది.

కేంద్ర జోక్యంపై ఎ.ఐ.టి.యు.సి. కార్యవర్గం నేడొక ప్రకటన చేసినది.

పలకణంగా ఎన్నికైన శాసన సభలో మెజారిటీ గల మంత్రి వర్గాన్ని రద్దు చేయటం ప్రజాస్వామ్యంలో సమర్థనీయం కాదనీ, స్వార్థ పరులైన ప్రతిపక్షాలు కోరినంత మాత్రాన రాజ్యాంగాను సారం నడుచు కొంటున్న ప్రభుత్వాన్ని రద్దు చేయటం తగదనీ ప్రకటనలో విమర్శించారు.

త్రిచూర్ సమీపంలో కొట్లాట

ఐదుగురికి గాయాలు

త్రిచూర్, ఆగస్టు 10

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో ఉన్న అలగప్ప నగర్‌లో కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టే తరులకు మధ్య జరిగిన కొట్లాటలో నేడు ఇద్దరు స్త్రీలతో సహా మొత్తం ఐదుగురు వ్యక్తులు గాయపడినారు.

గాయపడిన వారిలో నల్గురిని త్రిచూర్ ఆస్పత్రిలో చేర్చారు. కత్తి పోట్లకు గురిఅయిన ఐదవ వ్యక్తిని పుదుకుడ ఆస్పత్రిలో చేర్చారు.

దగ్గరలోనే మాజీ ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుత మీనన్‌కు స్వాగత మివ్వటానికి ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభ వద్ద ఉన్న పోలీసులు వెంటనే జోక్యం కలుగజేసుకొని పరిస్థితిని అదుపులో పెట్టారు.

బహిరంగ సమావేశానికి ముందు కమ్యూనిస్టులు తీసిన ఊరేగింపులో పాల్గొని తిరిగి వస్తున్న కొందరు స్త్రీ, పురుషులపై రాళ్లు రువ్విన కారణంగా అల్లరి ప్రారంభమైనదని పోలీసులు చెబుతున్నారు. రాళ్ళ దెబ్బలు తగిలి ఇద్దరు స్త్రీలు గాయపడ్డారు. తర్వాత జరిగిన కొట్లాటలో మరో ముగ్గురు గాయపడ్డారు. గాయబడిన వారిలో ఒకనికి కత్తి పోట్లు తగిలాయి.

గాయపడిన వారంతా కమ్యూనిస్టులు లేదా కమ్యూనిస్టు అభిమానులు అని తెలుస్తున్నది.

విజ్ఞాన విశేషాలు

కంటి పొరలకు నూతన ఔషధం

మికాగో—కళ్ళకు దెబ్బతగలకుండా కంటి పొరలను తీసి వేయటానికి పనికివచ్చే రసాయనికాన్లు మిశ్రమ ద్రవపదార్థాన్ని ఆర్మర్ ఫార్మస్యూటికల్ కంపెనీ కని పెట్టింది. కంటిచూపు పూర్తిగాగానీ, లేక స్వల్పంగా గానీ పోయేటట్టుగా కంటిపాపపై పెరిగే అడ్డు పొరలను కాటారాక్టు అంటారు. అల్ఫా మెమార్ అనే ఈ నూతన ఔషధం కంటిలోని లెన్సుకీ, కంటికీ మధ్యగల నరాలను మెత్తపరుస్తుంది. పిమ్మట ఆ లెన్సు పొరనుంచి వేరుచేయబడుతుంది. అప్పుడు పొర వేరైపోయి బయటకు తీసివేసేటందుకు వీలుపడుతుంది.

* * *

కొత్త ఔషధం

నట్లి (న్యూజెర్సీ): కడుపులో తిప్పినట్లు ఉండటం, వాంతి వచ్చినట్లు ఉండటాన్ని తగ్గించి, వాంతులు రాకుండా చేయగలబక కొత్త ఔషధాన్ని హాఫ్‌మన్ లారోష్ లాబొరేటరీ శాస్త్రజ్ఞులు కొందరు కనిపెట్టారు. దీనిని సేవించటం మూలంగా నిద్రమత్తు కలగటంగాని, ఇతర చెడులుగానీ ఉండవు. ఈ "టిగాన్" గర్భిణీ స్త్రీల వేవిళ్లు, ప్రయాణాలు, పుట్టుకురువు చికిత్సలో రేడియేషన్, కొన్ని ఔషధాలు, కడుపు పరిలేక పోవటం, అపరేషను జరగటం వల్ల కలిగే వాంతులను అరికట్టుతుంది.

* * *

నీళ్ళకొద్ది పాలు

పాడి పశువులకు నీళ్లు ఎక్కువ పెట్టటం వల్ల అవి పాలను మరింత సమృద్ధిగా ఇస్తవని అమెరికాలో పాలవాళ్లు ఎప్పుడో గ్రహించారు. నీరు సమృద్ధిగా దొరికినట్లయితే ఆవులు రోజుకు సగటున పదిసార్లు నీళ్లు త్రాగుతవని పరిశోధనల మూలంగా తేలింది. పాలిచ్చే ఆవు రోజుకి సగటున 15 గాలన్లు నీరు త్రాగుతుంది. బాగా పాలిచ్చే ఆవు 40 గాలన్లు త్రాగుతుంది. అంటే నీరు త్రాగిన కొద్దీ పాలు ఎక్కువ ఇస్తవి పాడి ఆవులు.

ఇండియా, పాకిస్తాన్ సంబంధాలు

నరల్ అయూబ్‌ఖాన్ అభిప్రాయాలు

కరాచీ, ఆగస్టు 10

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు పూర్వం అంత బాగాలేకుండేవని, ఇప్పుడు క్రమంగా బాగుపడుతున్నాయని పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ నేడిక్కడవిలేఖరుల గోష్ఠిలో అన్నారు.

"అదృష్టంబాగుండి" పాకిస్తాన్ కుతీవ్ర ఆందోళన కల్గిస్తున్న నదీ జలాల సమస్య కూడా పరిష్కారంకావాలని ఆయన అన్నారు.

ఇటీవల ఢిల్లీలో ఉభయ దేశాల అధికారుల మధ్య జరిగిన రెండు సమావేశం పూర్వం ఎన్నడూ లేనంత సుహృద్భావ వాతావరణంలో జరిగాయని ఆయన అన్నారు.

ముందు కూడా ఉభయదేశాలసంబంధాలు ఇలాగే సాగినట్టయితే అందరికీ మంచిదని అన్నారు.

కాశ్మీర్ సమస్యను గురించి ప్రస్తావించి ఆ సమస్య పరిష్కారం కావటం చాలా ముఖ్యమని అదీ, కాలువనీటి వివాదం రెండూ పరిష్కారమై ఇకవివాదమే ఉండదని అన్నారు.

జేసుకొని పరిస్థితిని అదుపులో పెట్టారు.

బహిరంగ సమావేశానికి ముందు కమ్యూనిస్టులు తీసిన ఊరేగింపులో పాల్గొని తిరిగి వస్తున్న కొందరు స్త్రీ, పురుషులపై రాళ్లు రువ్విన కారణంగా అల్లరి ప్రారంభమైనదని పోలీసులు చెబుతున్నారు. రాళ్ళ దెబ్బలు తగిలి ఇద్దరు స్త్రీలు గాయపడ్డారు. తర్వాత జరిగిన కొట్లాటలో మరో ముగ్గురు గాయపడ్డారు. గాయబడిన వారిలో ఒకనికి కత్తి పోట్లు తగిలాయి.

గాయపడి

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ జనాభ్యుదయ శాఖలో ఉద్యోగాలు

(ప్రకటన)

1. సహాయ స్త్రీ జనాభ్యుదయ శాఖాధికారిణులు (స్త్రీలు) తెలంగాణా జిల్లాలు

ఉద్యోగాలు సంఖ్య — తాత్కాలిక ఉద్యోగాలు 3 (మూడు)
విద్యాయోగ్యతలు — గుర్తింపబడిన విశ్వ విద్యాలయం నుండి స్వీకరింపబడిన డిగ్రీ, ఇంటర్మీడియట్ పరీక్షలో రెండవ భాగం తెలుగు తీసుకుని ఉండాలి. సోషల్ స్టడీస్‌లో డిగ్రీ లేక సాంఘిక సంక్షేమంలో సర్టిఫికేట్ కాని, డిప్లొమా కాని ఉండాలి. సాంఘిక సేవా రంగంలో ప్రత్యక్షానుభవం, డ్రాఫ్టులు వ్రాయడంలో నైపుణ్యం. పరిపాలనా నిర్వహణకు (అడ్మినిస్ట్రేషన్) సంబంధించిన పరిజ్ఞానం కలిగి ఉండాలి. సాంఘిక సంక్షేమ కార్యక్రమ సంచాలన నిర్వహణలలో అనుభవం, వడకుట, చేతి పనులలో సామర్థ్యానికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
వయస్సు — కనీసం 25 సంవత్సరాలు; 35 సంవత్సరాలను మించరాదు.
జీతపు స్కేలు — రూ. 150-7 1/2-210-10-300, అదనంగా కరువు భత్యం నెలకు రు. 40/-

2. మానేజర్-కమ్-టైప్ రైటింగ్ షార్టుహాండ్ ట్యూటర్ — ఆంధ్ర ప్రాంతానికి
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికోద్యోగాలు) — 1 (ఒకటి)
యోగ్యతలు — టైప్ రైటింగ్, షార్టుహాండ్, బుక్ కీపింగ్, అకౌంటెన్సీలలో గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలలో హైయర్ గ్రేడ్ లేదా కామర్స్‌లో డిప్లొమా.
అనుభవం — ఏదైనా బోధనాలయంలో ఈ విషయాలు బోధించడంలో కనీసం రెండేళ్ళ ప్రత్యక్షానుభవం.
జీతపు స్కేలు — రూ. 90-4-110-5-150-7 1/2-180 అదనంగా కరువు భత్యం నెలకు రూ. 36/-.
వయస్సు — 35 నుండి 45 సంవత్సరాలు.

3. బ్యాంకింగ్, అకౌంటన్సీ బుక్-కీపింగ్ ట్యూటర్స్ — ఆంధ్ర ప్రాంతానికి
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికోద్యోగాలు) — 3 (మూడు)
యోగ్యతలు — కామర్స్‌లో డిప్లొమా కాని, డిగ్రీ కాని
జీతపు స్కేలు — రూ. 85-3-100-4-120 అదనంగా కరువు భత్యం నెలకు రూ. 36/-
వయస్సు — 35 సంవత్సరాలకు లోపు.
అనుభవం — ఈ విషయాలు బోధించడంలో ఏదైనా బోధనా సంస్థలో కనీసం అయిదు సంవత్సరాల అనుభవం.

4. వ్యాయామ శిక్షకురాలు — ఆంధ్ర ప్రాంతానికి.
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికోద్యోగం) — 1 (ఒకటి)
యోగ్యతలు — వ్యాయామ విద్యలో గవర్నమెంట్ టీచర్స్ సర్టిఫికేట్.
వయస్సు — 35 సంవత్సరాలకు లోపు.
జీతపు స్కేలు — రూ. 45-2-55-3-100-4-120 అదనంగా కరువుభత్యం నెలకు రూ. 34/-

5. క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ — తెలంగాణా ప్రాంతానికి.
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికోద్యోగాలు) — 10 (పది)
యోగ్యతలు — ఎస్. ఎస్. ఎల్. సి. కంప్లీట్ చేసిఉండాలి. లేదా దానికి సమానమైన పరీక్షా యోగ్యత గలిగియుండాలి. నీడిల్ వర్కు, డ్రెస్ మేకింగ్, టైలరింగ్, ఆట వస్తువుల తయారీ మొదలయిన పనులలో గ్రూప్-సర్టిఫికేట్ కలిగి ఉండాలి. హస్త కళలను నేర్పించడంలో తగిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
వయస్సు — 35 సంవత్సరాల లోపు.
జీతపు స్కేలు — రూ. 50-3-92-4-100 అదనంగా కరువు భత్యం నెలకు రూ. 34/-.

6. ఇన్‌వెస్టిగేటరీ (స్త్రీ) — తెలంగాణా ప్రాంతానికి.
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికం) — 1 (ఒకటి)
విద్యాయోగ్యతలు — కనీసపు విద్యాయోగ్యత ఇంటర్మీడియట్. ఇంటర్మీడియట్ పరీక్షలో తెలుగు మొదటి భాషగా తీసుకొని వారైతే తెలుగులో ప్రావీణ్యం కలిగి యుండాలి.
వయస్సు — 25 - 40 సంవత్సరాల మధ్య.
జీతపు స్కేలు — రూ. 90-4-110-5-150. అదనంగా కరువుభత్యం నెలకు రూ. 36/-.

7. స్టోర్ కీపర్ (స్త్రీ) — తెలంగాణా ప్రాంతానికి.
ఉద్యోగాల సంఖ్య (తాత్కాలికం) — 1 (ఒకటి)
యోగ్యతలు — ఎస్. ఎస్. ఎల్. సి. పాసయి అకౌంట్సులో అనుభవం కలిగి ఉండాలి. తెలుగు చదువుట, వ్రాయుట వచ్చి ఉండాలి.
జీతపు స్కేలు — రూ. 50-3-92-4-120. అదనంగా కరువుభత్యం నెలకు రూ. 34/-.

షరా: (1) పైని ఉదాహరించబడిన తెలంగాణా ప్రాంతపు ఉద్యోగాలకు దరఖాస్తు చేసే అభ్యర్థినులు తెలంగాణా "ముల్కీలు" అయి ఉండాలి. తెలంగాణా ప్రాంతంలో కనీసం 15 సంవత్సరాలు నివసించినవారై ఉండాలి.
(2) దరఖాస్తులు సర్టిపై చేయబడిన సెర్టిమోనియల్ల నకళ్ళతో సహా ఈ కార్యాలయానికి 20-8-59 నాడు కాని, అంతకు ముందు కాని చేరాలి.
(3) అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడిన పక్షంలో తమ సొంత ఖర్చుమీద హైదరాబాద్‌కు వచ్చుటకు సంసిద్ధులై ఉండాలి.
(4) సరియైన పుట్టిన తేదీ దరఖాస్తులో తెలియజేయాలి.
(5) లోపాలు ఉన్న దరఖాస్తులు గుర్తింపబడవు.

10-3-310
మాసాబ్‌టాంక్ రోడ్,
హైదరాబాద్.

జె. జమునాబాయి,
స్త్రీ జనాభ్యుదయ శాఖా డైరెక్టర్,
(ఆంధ్ర ప్రదేశ్).

ఏజెన్సీ ప్రజలకు సౌకర్యాలుకల్పన

సంఘ కార్య నిర్వాహక వర్గం నిర్ణయాలు

హైద్రాబాద్, ఆగస్టు 11

ఏజెన్సీప్రజల సంఘ కార్యనిర్వాహక సమావేశం ఈనెల 4, 5 తేదీలలో శ్రీ పుసులూరి కోదండ రామయ్య అధ్యక్షతన జరిగినది. సభకు దిగువ పేర్కొనబడిన ఏజెన్సీ గిరిజనశాసన సభ్యులు, సేవకులు హాజరైనారు.

శ్రీ బి. రాజయ్య, శ్రీ దొడ్డా నరసయ్య, శ్రీ గుజ్జులు రామునాయుడు, శ్రీ అడ్డాకుల లక్ష్మయ్య నాయుడు, శ్రీ యమ్. మత్స్యరాజు, శ్రీ బచ్చు నారాయణమూర్తి, శ్రీమతి కె. భాస్కరమ్మ.

ఈ తీర్మానాలు ఆమోదించ బడినవి:

ఏజెన్సీ ప్రజల అభివృద్ధికొరకు ముఖ్యంగా మాడుపుల ఏజెన్సీలోని గిరిజనుల అభివృద్ధి కొరకు తన సర్వస్వము అర్పించి 20 సంవత్సరాల నుండి పాటుపడుతున్న శ్రీ రబ్బా ప్రగడమంగేశ్వర శర్మ అకాలమరణమునకు సంతాపం ప్రకటించారు.

గోదావరి ఉభయ పార్శ్వములలో నివసించే గిరిజనుల రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాలలో గొప్ప సేవచేసినటువంటిన్నీ, నైజాము ఉద్యోగుల నిరంకుశ పాలనమునుండి తొలగించుటకు పోరాటము సాగించిన శ్రీ పూరెం సింగరాజు మీదగల జామీను శిక్షను రద్దుచేసి రాజమహేంద్రవరం జైలు నుండి విడుదలచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఏజెన్సీ సర్వతోముఖ అభివృద్ధికి ఒక నిర్మాణయుతమైన ప్రణాళికను తయారు చేయుటకు ఒక ఉపసంఘం నియమించాలని తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో ఏజెన్సీ ప్రజల ఉపయోగార్థము ఒక గృహమును సంపాదించాలని కూడా నిర్ణయించారు.

ట్రైబ్స్ ఎడ్వైజరీ కౌన్సిల్ సమావేశాలు ప్రతిమూడు నెలలకు జిల్లాల వారీగా ఏజెన్సీ గ్రామాలలో జరుపాలని ప్రభుత్వాన్ని కోరారు.

విశాఖ పట్నం, రాజమహేంద్రవరం, హైదరాబాద్ పట్టణాలలో ఉన్నత విద్యనభ్యసించు బాల, బాలికలకు ప్రత్యేకవసతి కల్పించాలని తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో గల ఏజెన్సీ గిరిజన బాల, బాలికలు ఉన్నతవిద్య నభ్యసించుటకుగాను సహాయపడుటకు ఒక గౌరవ లెయిజాను ఆఫీసర్‌ను యేర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫారెస్టు డిపార్టుమెంటు సిబ్బందిలలో వ్రాయుట, చదువుట నేర్చిన గిరిజన యువకులకు ఉద్యోగము ఇవ్వాలని కోరారు.

గిరిజన బాల, బాలికలకు పుస్తకములు, బట్టలు, పరీక్ష రుసుము యిప్పించటానికి నిర్ణయించారట.

ప్రాథమిక పాఠశాలలలో ప్రక్క గ్రామాలనుండి వచ్చిన గిరిజన బాల, బాలికలకు మధ్యాహ్నభోజనము పెట్టించటానికి నిర్ణయించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో బంగాళాదుంప పంట

హైదరాబాద్, ఆగస్టు 10

ఆంధ్రప్రదేశ్‌లో 1958-59 వ సం. లో 801 ఎకరాలలో బంగాళా దుంప పండించబడ్డట్టు రెండవ అంచనా నివేదికనుబట్టి తెలుస్తున్నది. నిరుడు ఇదే కాలంలో 907 ఎకరాలలోనూ, గడిచిన అయిదు సంవత్సరాలలో సగటున 1,054 ఎకరాలలోను యీ పంటవేయబడింది. ఈయేటివిస్తీర్ణం గత సంవత్సరపు విస్తీర్ణంకంటె 12 శాతం, గడచిన ఐదు సంవత్సరాల సగటు విస్తీర్ణం కంటె 24 శాతం తక్కువ.

తెలంగాణా ప్రాంతంతో పోల్చినప్పుడు ఆంధ్రప్రాంతంలో ఈ పంట పరిగణలోకి రాదు. హైద్రాబాద్, మెదక్ జిల్లాలలో ఇది ముఖ్యంగా పండింపబడుతుంది. ఈ జిల్లాలలో యీ పంట వేయబడిన భూమి విస్తీర్ణం మొత్తం రాష్ట్రంలో ఇది వేయబడిన విస్తీర్ణంలో సుమారు 85 శాతం వుంటుంది.

కరీంనగర్ జిల్లాలో నిరుడు వేయబడినంత విస్తీర్ణంలోనే యీ యేడు కూడా ఇదివేయబడింది. వరంగల్ తప్ప మిగతా అన్ని జిల్లాలలో యీ ఏడాది నిరుటి కంటే తక్కువ విస్తీర్ణంలో వేయబడింది. వరంగల్ జిల్లాలో నిరుడు యీ పంట పండింప బడలేదు. ఈ సంవత్సరం కొద్దిగా పండింపబడింది.

పూర్తి ఉత్పత్తి 1238 టన్నులని అంచనా వేయబడింది. గత సంవత్సరం ఇదే కాలంలో 1255 టన్నులు, గడిచిన ఐదు సంవత్సరాలలో సగటున 1661 టన్నుల ఉత్పత్తి జరిగినట్టు అంచనా వేయబడింది. ఈ యేటి ఉత్పత్తి నిరుటి ఉత్పత్తికంటే 1 శాతం, గడచిన ఐదు సంవత్సరాల సగటు ఉత్పత్తికంటే 26 శాతం తక్కువ.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఉద్యోగుల సంఘం గత 8 వ తేదీన ఏర్పడినది. శ్రీ సుబ్బయ్య అధ్యక్షుడుగాను, శ్రీ సాంబమూర్తి కార్యదర్శిగాను ఎన్నికైనారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

పసుపు ఎగుమతికి ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 11

దేశంనుంచి పసుపు ఎగుమతి చేయటానికి కేంద్ర ప్రభుత్వం తగుచర్యలను గైకొంటున్నట్టు నేడు రాష్ట్ర అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రకటించారు.

ఆంధ్ర ప్రాంతంలో పండే వాణిజ్య పంటలలో పసుపు కూడా చాలా ముఖ్యమైనదనీ, 1954-55 సంవత్సరంలో టన్ను 1500 రూపాయలు అమ్మిన పసుపు ధర ఇప్పుడు 300 రూపాయలకు తగ్గిపోవటం వల్ల రైతులకు విపరీతంగా నష్టం సంభవించినదనీ శ్రీ తిమ్మారెడ్డి ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చిన సందర్భంలో తెలియజేసారు. మూర్పు యూరప్‌లో అమ్మకం కోసం కృషి జరుగుతున్నదనీ, పసుపు వినియోగంలో కొత్త విషయాలు పరిశీలించబడుతున్నాయనీ ఆయన తెలియజేసారు,

ఖరీఫ్ ఉద్యమం

ఈ సంవత్సరం ఖరీఫ్ ఉద్యమాన్ని ప్రారంభించటానికి ప్రభుత్వం 18 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు శ్రీ తిమ్మారెడ్డి మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా తెలియజేసారు. మొక్కల సంరక్షణ పనులకు 3.55 లక్షలు, జపాన్ పద్ధతి వరిసాగుకు 1.25 లక్షలు, సమాజ బహుమతులకు, 1.50 లక్షలు, రైతులకు ప్రత్యేకంగా స్వల్పకాల రుణా లివ్వటానికి 10 లక్షలు, జీపులు వగైరాకు 1.75 లక్షలు కేటాయించినట్టు ఆయన వివరించారు.

కుష్టు రోగుల సమస్య

కుష్టురోగులను శాశ్వతంగా సంతానవిహీనులను చేయటానికిగాను శాసనం చేయాలని ప్రభుత్వం సంకల్పించలేదని నేడు అసెంబ్లీలో ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రకటించారు.

ఇది చాలా తీవ్రమైన విషయమనీ, బాగా ఆలోచించ దగినదనీ ఆయన అన్నారు.

కుష్టురోగులు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్ళకుండా చేయటం, బహిరంగ స్థలాలలో సంచరించకుండా చేయటం పెద్ద సమస్య అని ముఖ్య మంత్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు. సమస్య పరిష్కారానికి హైదరాబాద్ లిక్విడుకుల చట్టం ఎంతవరకు ఉపయోగపడేదీ పరిశీలించగలమనిఆయనహామీఇచ్చారు.

సంచార వైద్య దళాలు

కడప జిల్లాలోని "గ్రామదాన్" పల్లెలలో ఒక సంచార వైద్యదళాన్ని నియమించాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ఆయన వెల్లడించారు. మూడవ పంచవర్ష ప్రణాళికలో మరికొన్ని దళాలను నియమించటం జరుగుతుందని ఆయన తెలియజేసారు. తాలూకా, జిల్లా ప్రధాన ఆస్పత్రులకు అనుబంధంగా సంచార దళాలు వ్యవహరిస్తాయి.

కొత్త కార్మిక సంఘాలు

హైదరాబాద్, ఆగస్టు 10

తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట ఆటోడ్రైవర్ల, క్లీనర్ల సంఘం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదుచేయబడింది. ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ నిమ్మగడ్డ ఆదినారాయణ, కార్యదర్శిగా శ్రీ. పి. అప్పారావు వ్యవహరిస్తున్నారు.

విశాఖపట్నం జిల్లా వాల్తేరు ఆర్. ఎస్. ఆగ్నేయ రైల్వే పోర్టర్ల సంఘం పై చట్టం క్రింద నమోదుచేయబడింది శ్రీయుతులు బి. జి. ఎం. ఏ. నరసింగరావు, ఎం. చిట్టిబాబుగారలు ఈ సంఘం అధ్యక్షు, కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సర్వోదయ టెక్స్‌టైల్స్ కార్మికసంఘం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదుచేయబడింది. శ్రీ వింటి నరసింహారావు, ఈ సంఘం అధ్యక్షుడుగా శ్రీ వక్కలంక లక్ష్మణరావు, కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట అద్దెబండ్ల సంఘం పై చట్టం క్రింద నమోదుచేయబడింది. శ్రీ యుతులు చుండ్రు పుత్రయ్య, కలకోట వెంకటస్వామి గారలు ఈ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట కమిషన్ కొట్ల, బియ్యం మిల్లు కూలీల సంఘం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదుచేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు గండిసూరయ్య, చెల్లపిల్ల జగన్నాథం గారులు వ్యవహరిస్తున్నారు.

పన్నా సిమెంటు, ఖనిజ పరిశ్రమల ఉద్యోగుల సంఘం - పోస్టు; సిమెంట్ నగర్, బుగనిపల్లి రైల్వేస్టేషను, థోన్ తాలూకా, కర్నూలు జిల్లా - పై చట్టం ప్రకారం నమోదుచేయబడింది. శ్రీయుతులు జి. వి. ఆంజనేయశర్మ, ఎస్. గోపయ్య పంతులుగారలు యీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

భారత దేశంలో "ఆవ్రో 748" విమానాల నిర్మాణం

లోక్‌సభలో రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారతదేశంలో నిర్మించ నున్న "ఆవ్రో 748" విమానాలు మన వైమానిక దళానికి తగినవి కాని పక్షంలో నిర్మాణంలో సహాయపడుతున్న బ్రిటిష్ సంస్థకు డబ్బు చెల్లించనవసరం లేదని రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమేనన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

భారతదేశంలో వైమానిక దళం అవసరాలకు గాను డకోటాలకు బదులు "ఆవ్రో 748" విమానాలను నిర్మించటానికి గాను బ్రిటిష్ సంస్థ మెస్సర్స్ సిడ్లీ గ్రూప్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ఒప్పందాన్ని చేసుకొన్నది. దీనిపై నేడు లోక్‌సభలో పెక్కుమంది ప్రశ్నలు వేసారు.

రవాణా మంత్రిత్వ శాఖ ఇదివరలో పై కంపెనీతో ఒప్పందానికి నిరాకరించగా రక్షణ మంత్రిత్వశాఖ అదేకంపెనీతోనీఎలా ఒప్పందం చేసుకొన్నదని ఒక సభ్యుడు ప్రశ్నించారు.

రవాణా మంత్రిత్వ శాఖతో సంప్రదించిన తర్వాతనే ఒప్పందాన్ని కుదుర్చుకొన్నామని శ్రీ మీనన్ సమాధానమిచ్చారు.

భిన్న మంత్రిత్వ శాఖల మధ్య విభేదాలకు సంబంధించిన ప్రశ్నలు అడగరాదని స్పీకర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ అంతకు ముందుఅన్నారు. మంత్రుల మధ్య ఎన్ని విభేదాలు ఉన్నామన వద్ద మంత్రి వర్గం నిర్ణయాలుంటే చాలునని ఆయన అన్నారు.

రవాణా మంత్రి శ్రీ పాటిల్ జోక్యం చేసుకొని ఇలా అన్నారు:

"మేము ఒప్పందం చేసుకొనటానికి నిరాకరించలేదని ప్రభుత్వం పక్షాన చెబుతున్నాను. భారత వైమానిక దళం ఉపయోగించిన తర్వాత ఆలోచిస్తామని మట్టుకు చెప్పాం. అది మంచి విమానమైతే ఆలోచించ వచ్చు".

ఒక సభ్యుడు రక్షణ మంత్రిత్వ శాఖ కూడా ఇదే విధానాన్ని అవలంబించవచ్చు గదా!

అంతకు ముందు శ్రీ ఉస్మాన్ అలీ ఖాన్ మరి కొందరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ హాకర్ కంపెనీతో చేసుకొన్న ఒప్పందం వివరాలను వెల్లడించటం శ్రేయస్కరం కాదని శ్రీ మీనన్ అన్నారు. నిజానికి ఇంకాయే కంపెనీతోటి ఒప్పందం చేసుకొన్నామనకు ఇంతగా లాభం జరిగి ఉండేదికాదని శ్రీ మీనన్ అన్నారు. అవసరమైతే అమ్ముకోటానికి మనకు అధికారం ఉన్నదని, మొదటిమారు విమానాలపైన రాయతీ చెల్లించనక్కర లేదని ఆయన అన్నారు.

"ఆవ్రో" విమానంలో 36 మంది కూర్చొనటానికి వీలుఉంటుందనీ, రోల్స్ రాయిస్ ఇంజన్లు రెండు, ఆర్.డి. ఏ ఇంజన్లు రెండు ఉంటాయనీ ఆయన వివరించారు. విమానంలో అన్ని భాగాలు ఇక్కడే తయారుచేయకపోయినా విడి భాగాలను కూర్చేపని కాన్పూర్‌లో జరుగుతుందని ఆయన అన్నారు.

శ్రీ ఆర్.ఆర్. మొరాకా అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆవ్రో ఒప్పందం సరాసరి బ్రిటిష్ సంస్థతోనే జరిగిందనీ, మధ్యలో భారతీయ సంస్థ ప్రమేయమేమీ లేదనీ శ్రీ శ్రీ మీనన్ అన్నారు.

విమానాల నిర్మాణం మొదలైన ఖర్చులన్నీ కోటి రూపాయల వరకు ఉంటుందని శ్రీ మీనన్ మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

మరొక అమెరికన్ సంస్థకూడావిమానాల నిర్మాణం విషయంలో ఒప్పందం చేసుకొనటానికి సిద్ధపడినదనీ, అయితే అది నివేదిక పంపడానికి 90 రోజుల గడువు కోరినదనీ ఆయని జవాబిచ్చారు

బెంగాల్‌లో ఆహార ప్రదర్శనలు

30 మంది అరెస్టు

కలకత్తా, ఆగస్టు 10

అలీపూర్ క్రిమినల్ కోర్టు ఆవరణలోకి ప్రవేశించి. "మాకు ఆహారం ఇవ్వండి, లేదా రాజీనామా చేయండి" అని నినాదాలు చేస్తున్న ఆహార ప్రదర్శకులలో 30 మందిని పోలీసులు నేడు అరెస్టు చేశారు.

రాజధానివార్తలు

శనివారం నాడు శ్రీలంకల మండలిలో జరిగిన అల్లర్లలో ఐదుగురు గాయపడ్డారు. ఇరానియన్లకు, స్థానికులకు మధ్య ఘర్షణ జరిగినది. డిప్యూటీ పోలీస్ కమిషనర్ శ్రీ వేణుగోపాలరావు ఆదివారం ఉదయం ఘర్షణ జరిగిన స్థలాన్ని సందర్శించారు.

* * *

నాల్గవ యువజన కాంగ్రెస్ వార్షికోత్సవాల సందర్భంగా జరిగిన స్టైలిష్ పోటీలలో ఐదు మైళ్ళ దూరాన్ని 10 నిమిషాల 58.3 సెకెండ్లలో అధిగమించిన శ్రీ కె. దశరథరావుకు ప్రథమ స్థానం లభించినది.

* * *

దక్షిణ భారత హిందీ మహాసభ (ఆంధ్ర) హిందీ వ్యాప్తికి చేస్తున్న కృషిని ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రశంసించారు. వై.ఎమ్.ఐ.ఎస్. హాల్‌లో హిందీ మహాసభ ఏర్పాటు చేసిన ఉత్సవ సందర్భంలో ఆయన ప్రసంగించారు. సభ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ వి. ఆంజనేయశర్మ సమన్వయ సమావేశం చేశారు.

* * *

దారుషిఫాలోని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శ్రీ రోషన్ అలీ ఖాన్ ప్రతిదినం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు (కార్యాలయం పనిచేసే రోజుల్లో) ఇంటర్వ్యూ లిస్తారు.

కొట్టాయంలో "దేశ రక్షణ" వారోత్సవం

కొట్టాయం, ఆగస్టు 10

విమోచన సమర సమితి నాయకుడు శ్రీ మన్నత్ పద్మనాభన్ నిన్న సాయంత్రం ఇక్కడ మునిసిపల్ మైదానంలో "దేశ రక్షణ" వారోత్సవాలను ప్రారంభించారు. 1942 వ సంవత్సరంలో మహాత్మాగాంధీ బ్రిటిష్ పాలకులను దేశం నుంచి వెళ్ళగొట్టడానికి ప్రారంభించిన "క్విట్ ఇండియా" ఉద్యమం మోస్తరుగా దేశ రక్షణోద్యమాన్ని ప్రారంభిస్తున్నట్టు శ్రీ పద్మనాభన్ తెలియజేసారు.

దేశాన్ని శాశ్వతంగా కమ్యూనిస్టుల నుంచి రక్షించటానికి ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రారంభోత్సవ సభకు ముందు కమ్యూనిస్టేతర పక్షాల అశ్వరూఢ బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగినది. పెక్కు మంది స్త్రీలు ఊరేగింపులో పాల్గొన్నారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

మంగళవారం, 11-8-1959

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ ఆం. ప్ర.

సన్న బియ్యము	71-0-0	78-0-0
దొడ్డు బియ్యము	64-0-0	65-0-0
అక్కులు ,,	66-8-0	68-8-0
19 నెం. బి॥	66-0-0	68-0-0
గొట్టె బియ్యము	61-0-0	62-0-0
తెల్ల జొన్నలు	44-8-0	47-0-0
చట్టి ,,	38-0-0	40-0-0
పసుపు	86-0-0	91-0-0
ఎర్రకందులు చి॥	51-0-0	—
మినుములు	54-4-0	57-0-0
శనగలు	43-0-0	44-0-0
ఉలవలు	36-8-0	37-0-0
బెల్లము	61-0-0	62-0-0
మిర్చి	230-0-0	240-0-0
చింతపండు	163-0-0	130-0-0
ఉల్లిగడ్డ	16-0-0	19-8-0
గోధుమలు	76-0-0	86-0-0
మక్క గోధుమలు	75-0-0	—
కుసుమలు	51-0-0	57-0-0
నువ్వులు	100-0-0	107-0-0
ఇలాతిపలుకు చి॥	62-0-0	—
ఇలాతిపలుకు పె॥	96-0-0	97-0-0
ఆముదాలు	61-0-0	62-0-0
పత్తిగింజలు	42-4-0	43-0-0
నూనె	17-8-0	—
కందిపప్పు పె॥	88-0-0	93-0-0
కందిపప్పు చి॥	78-0-0	82-0-0
మినప పప్పు	73-0-0	74-0-0
పెసర పప్పు	78-0-0	80-0-0
శనగ పప్పు	54-0-0	55-0-0
సిరిశనగ పప్పు	76-0-0	78-0-0
లంకపప్పు	59-0-0	64-0-0
ధనియాలు	127-8-0	142-8-0

దెబ్బడ భూమయ్య నారాయణ

ఫోన్: నెం. 5260

తెజాపు బంగారం		121-50
కిసాన్ మార్కు బి॥		121-25
పెండి తు॥	100కి	221-00
పెండి తు॥	1 కి	2-03
సవరసు		79-50

సింగపూర్‌లో భారత వాణిజ్య కేంద్రం

సింగపూర్, ఆగస్టు 10

భారత ప్రభుత్వం సింగపూర్‌లో ఒక శాశ్వత వాణిజ్య కేంద్రాన్ని స్థాపిస్తుంది.

ఈ కేంద్రంలో భారత దేశంలో తయారైన రకరకాల బట్టలు, యంత్ర సామగ్రి, వినియోగ వస్తువులు ప్రదర్శించబడతాయని కొత్తగా వచ్చిన భారత వాణిజ్య కౌన్సలర్ నేడు అన్నారు.

మలయన్, సింగపూర్ దిగుమతి దారుల సహాయార్థం వాణిజ్య సమాచారాన్ని కూడా అందజేస్తామని ఆయన అన్నారు.

జపాన్‌లో రెండు లక్షల మంది వస్త్ర కార్మికుల సమ్మె

ఒకాసా, (జపాన్) ఆగస్టు 10

జీత భత్యాలను పెంచడంతోపాటు కనీస వేతనాలను నిర్ణయించాలని కోరుతూ జపాన్ బట్టల మిల్లుల కార్మికుల యూనియన్ సమాఖ్యకు చెందిన దాదాపు 2 లక్షల మంది కార్మికులు నేడు సమ్మె చేశారు. తొమ్మిది నూలు వడుకు పరిశ్రమలకు చెందిన కార్మికులు 96 గంటలపాటు సమ్మె సాగిస్తున్నారు. వీరికి తోడుగా రసాయనిక సూత్ర ఉత్పత్తి పరిశ్రమలకు చెందిన కార్మికులు నిరవధికంగా సమ్మెకు పూనుకొన్నారు.

ప్రస్తుత మున్సిఫ్ మేజిస్ట్రేట్, వరంగల్

ఆర్. జనాబ్ మహమ్మద్ దౌలత్ ఖాన్ గారిట్లు వ్రాయుచున్నారు: డాక్టర్ లు ఖాన్ గారిని చాలా దినముల నుండి ఎరిగియుండటమేకాక వీరు ఇచ్చిన కంటి అద్దములు వాడు చున్నాను. ఒకసారి మహబూబ్‌నగరంలో కండ్ల నొప్పుల బాధ పడుచుండగా వీరు సూచించిన మందులో లాభ పడితిని. వీరు తన వద్దకువచ్చు రోగులపై చాలా కనికరము చూపుదురు. హైదరాబాదీయులకు వీరు సుపరిచితులు కారు. వీరి క్రొత్త షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంషాహీరోడ్‌లో గలది తనకు తానే సాటి. వీరి సేవవల్ల ఎల్లరు లాభపడుదురని ఆశిస్తున్నాను.

సం॥
తేది 23-10-57.

డాక్టర్ అవండి!

మీరు ఇంటివద్ద కూర్చునే పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వంచే రిజిస్టరు కాబడిన కాలేజీనుం చి డి ప్లొ మా ను పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

INDIAN INSTITUTE OF HOMEOPATHY
(H-23) Goal Bagh, Amritsar.

శుభవార్త!

కుష్టు, బొల్లి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు, నపుంసకులు, నపజీవనము, జీవితానందము కొరకు వాల్తేరులోని శ్రీ యోగాశ్రమమునకు మరలుడు.

వివరములు కోరువారు 0-12-0 పంపిన, ఆశ్రమ నివేదిక పంపబడును.

పరిమళపరిపూర్ణతకు
సూర్జపాన్
పౌడర్లు-సెంట్లు-టాల్కం పౌడర్లు
వగైరాలు తప్పకవాడి ఆనందించండి.
సూర్జపాన్ సెంట్సు కంపెనీ
పిఠాపురం ఆంధ్ర
Nizam Market

విజయవంతమైన 5 వ సంయుక్త వారం
రామభక్త హనుమాన్, జింబోవంటి ఉత్తమ చిత్రాలను సమర్పించిన
బసంత్ పిక్చర్స్ వారి
వీరఘటోత్కచ
(డాన్సులు గేవాకలర్‌లో)
సాగర్ — హైదరాబాద్
ప్యారడైజ్ — సికిందరాబాద్
(Nima) — చిత్ర రిలీజ్ —

4 వ దిగ్విజయ సంయుక్త వారం
ప్రతికుటుంబంతప్పక చూచితీరవలసిన చిత్రం....
ప్రభాత్ వారి
గాంధారి గర్వభంగం
నిర్మాత యర్రా అప్పారావు — సంగీతం పామర్తి — పాటలు శ్రీ శ్రీ
చిత్ర — సికిందరాబాద్
రాహత్ — ముషీరాబాద్
లక్ష్మి — వరంగల్
(Nima) — పూర్ణా రిలీజ్ —

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము - చిట్ టెండరు నోటీసు

రిజిస్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీటు వేయబడిన టెండర్లు

రాష్ట్ర అసెంబ్లీ నుంచి తిరిగి ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

హైదరాబాద్, ఆగస్టు 11

పంచాయత్ సమితి, జిల్లా పరిషత్తుల బిల్లుకు ఒక కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపాదించిన సవరణను ప్రభుత్వం అంగీకరించి నందుకు నిరసనగా రాష్ట్ర అసెంబ్లీ నుంచి కమ్యూనిస్టు, సోషలిస్టు డెమోక్రాట్, స్వతంత్ర పార్టీల సభ్యులు, సతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు రెండవ రోజు కూడా సభ నుంచి నిష్క్రమించారు.

ఒక పంచాయత్ సమితి క్రింద ఉన్న పాఠశాలలు, ఆస్పత్రులు, వైద్యశాలలు, ఇతర సంస్థలను తనిఖీ చేసే అధికారం సమితి సభ్యులకు లేకుండా చేయటానికి ఈ సవరణ ఉద్దేశించ బడింది.

ఈ సవరణకు 73 ఓట్లు అనుకూలంగా, 41 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఈ సవరణ వల్ల సమితి సభ్యులకు తనిఖీ అధికారాలు పోయి, పంచాయత్ సమితి పనిలో ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగినప్పుడు, లేదా పంచాయతీ ఆస్తిని దుర్వినియోగం చేసినప్పుడు లేదా ఏదైనా వాడకట్టును నిర్లక్ష్యం చేసినప్పుడు ఆవిషయాలను సమితి అధ్యక్షుని దృష్టికి గాని, బ్లాక్ డెవలప్ మెంట్ అధికారి దృష్టికి కాని తీసుకొని వచ్చి ఇలా చేస్తే బాగుంటుందని సలహాలిచ్చే అధికారం మాత్రం లభించింది.

వాకౌట్‌కు నాయకత్వం వహించిన శ్రీ పి. వరసింగరావు (యస్. డి. పి.) సమితి చేత లేక సమితి అధ్యక్షుల్లో నిర్వహింపబడే సంస్థలను తనిఖీ చేసే అధికారం సభ్యులకు ఉండాలన్న వాదాన్ని సెలెక్టు కమిటీలో ప్రభుత్వం అంగీకరించినదని అన్నారు. ఇప్పుడు ఈ సవరణను అంగీకరించటం ద్వారా ఆ హక్కును కాదంటున్నారని అన్నారు. తర్వాత ఆయన తమ పార్టీ సభ్యులతో సభనుంచి నిష్క్రమించారు. కమ్యూనిస్టు సభ్యులు, స్వతంత్ర పార్టీ సభ్యులు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కూడా సభ నుంచి నిష్క్రమించారు.

రెండు నిమిషాల అనంతరం సభ్యులు తిరిగి వచ్చారు.

సింధు జలాల వివాదం చర్చలు మరో రెండు వారాల వరకు కొనసాగ వచ్చునట

లండన్, ఆగస్టు 11

సింధు జలాల పంపిణీ విషయంపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య నేడు కూడా చర్చలు జరిగాయి. ఒప్పందానికి సంబంధించిన ప్రధాన విషయాలపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. మరో రెండు వారాల వరకు చర్చలు కొనసాగవచ్చు.

చర్చలు పూర్తి అయిన తర్వాతగాని ఎటువంటి ప్రకటన వెలువడదు.

ఏజంట్లు కావలెను

ఆకర్షణీయమైన నమూనాలతో నున్న ఆఫ్‌సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు మంచి కమిషన్‌పై ఏజంట్లు కావలెను. 25న. పైస్టాంపుతో వివరాలకు వ్రాయండి.

Ajanta Art Calendar Mfg Co., P. B. No. 255, Madras-1

"శతపత్రం"

విజయవాడ, ఆగస్టు 7

"శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి గారు నాకు కృతిగా సమర్పించిన శతపత్రం అనే శృంగార శతకంలో ప్రతి పద్యమూ రమణీయమైనదే" అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సరస్వతి సామ్రాజ్యం అధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కృతి సమర్పణ సభలో అన్నారు. కృతి కర్త శ్రీ సుబ్బరామశాస్త్రిని శ్రీ సత్యనారాయణ కృతి ప్రవృతి సందర్భంలో ఖద్దరు శాలువతో సత్కరించారు. పురపాలక సంఘాధ్యక్షులు జంధ్యాల దక్షిణామూర్తి సభాధ్యక్షత వహించారు.

ఆదాయపు పన్ను బకాయిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఆదాయపు పన్ను చెల్లించకుండా 1958 డిసెంబర్ 31వ తేదీ వరకు లెక్కకట్టబడిన మొత్తం బకాయిలు 174.73 కోట్ల రూపాయల వరకు ఉన్నాయని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్ సభలో చెప్పడించారు.

బకాయిల క్రింద వసూలు చేయబడిన సొమ్ము వివరాలను అజమాయిషీ చేసిన తరువాత సభ వారికి ఈనెలలో తెలియజేయ బడతాయని ఆయన అన్నారు.

విశాఖ - యువ కళా మందిర్

విశాఖ, ఆగస్టు 10

విద్యావంతులూ, కళాభిమానులూ అయిన యువకులు కొందరు "యువ కళా మందిర్" అనే నాటక సమాజం నిర్వహిస్తున్నారు. ఆ యువ కళా మందిర్ వారు ఆగస్టు 2 వ తేదీ విశాఖ పురమందిరంలో నాటక, సినీ రచయితలు అయిన శ్రీ డి. వి. నరసరాజు రచించిన "తీలునామా" నాటకాన్ని ప్రదర్శించారు.

ఈ సమాజ సభ్యులు: శ్రీయుతులు కె. వి. యల్. నరసింహారావు, వి. వాసుదేవరావు, పి. సుందరరావు, ఎస్. సుబ్బారావు, జి. రామలింగస్వామి రాజేశ్వరరావు, ఉమాపతిరావు, శ్రీమతి రాజేశ్వరి, కుమారి రమణి పాల్గొని నాటకాన్ని విజయవంతంగా ప్రదర్శించారు.

సమాజ అధ్యక్షులు శ్రీ వై. శంకరరావు అభినందనలతో సభ ముగిసింది

న్యూఢిల్లీ, ఆగస్టు 10

క్షయ వ్యాధి నివారణకు గాను జెర్మెనీలోని ఒక ఫ్యాక్టరీ వచ్చే నెల నుంచి ఒక కొత్త మందును తయారు చేయబోతున్నట్టు నేడు తెలియవచ్చినది.

శుక్రవారం, ఆగస్టు 14న, మధ్యాహ్నం 12-15 గంటలకు బ్రహ్మాండమైన విడుదల



గూంజ్ ఉఠీ షెహనాయ్

నటీనటులు: రాజేంద్రకుమార్, అమీతా, ఉల్లాస్, ఐ. ఎస్. జోహార్, అనితా గుహ

దర్శకత్వం: విజయభట్ సంగీతం: వసంత్ దేశాయ్

షెహనాయ్: ఉస్తాద్ బిస్మిల్లాఖాన్

ప్రభాత్	ప్యారడైజ్
హైదరాబాద్	సికింద్రాబాద్
14, 15, 16 తేదీలలో 4 ఆటలు:	14, 15, 16 తేదీలలో 3 ఆటలు:
12-15, 3-15, 6-15, 9-30	3-15, 6-15, 9-30
సోమవారంనుంచి 3 ఆటలు:	సోమవారంనుంచి 2 ఆటలు:
3-15, 6-15, 9-30	6-15, 9-30

— ఫేమస్ పిక్చర్స్ రిలీజ్ —

(Nima)

రవాణా పద్ధతుల సమన్వయీకరణ

నియోగి కమిషన్ నియామకం పై లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

వివిధ రవాణా పద్ధతుల సమన్వయానికి గాను నియోగి కమిషన్‌ను నియమించటం వల్ల రోడ్డు రవాణా పునర్వ్యవస్థీకరణ సంఘం (మసానీ కమిటీ సిఫార్సులను) మూలకు నెట్టివేయటం జరగదని మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

మసానీ కమిటీసిఫార్సులను నియోగి కమిటీ సమీక్షించదనీ, వచ్చే పదేళ్ళలో రోడ్డు, రైలురవాణాలనుఅభివృద్ధిచేయటానికి పరిమితమైన సాధన సంపత్తిని ఎలా కేటాయించాలో నియోగి కమిటీ సూచించగలదనీ శ్రీ పాటిల్ అన్నారు. రోడ్డురవాణాకు వచ్చిన ప్రమాదమేమీ లేదనీ, మసానీ కమిటీ మోస్తరుగానే కేంద్రరవాణా మంత్రిత్వశాఖ వ్యవహరిస్తున్నదనీ ఆయన తెలియచేసారు.

రోడ్డురవాణా పునర్ వ్యవస్థీకరణ సంఘం నివేదిక పై ఐదుగంటల సేపు జరిగిన చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంలో ఆయనపై విధంగా అన్నారు.

నివేదికను చర్చజరిగిన సందర్భంలో చాలామంది సమర్థించారు. సిఫార్సులను త్వరగా అమలు జరపాలని కొందరు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

నియోగి కమిటీ నియామకంవల్ల మసానీ కమిటీ సిఫార్సులను మూలకు నెట్టడం జరగవచ్చునని కొందరు సభ్యులు సందేహం వెలిబుచ్చారు.

రేడియో నాటక పోటీ

మద్రాసు, ఆగస్టు 10

విద్యార్థులలో నాటక రచనను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆకాశవాణి సరుటి మాదిరిగానే యీ సంవత్సరం కూడా అంతర్ విశ్వ విద్యాలయ రేడియో నాటక పోటీని నిర్వహిస్తుంది. దేశీయ భాషలలో జరిగే యీ పోటీని వివిధ భాషా ప్రాంతాలలోని ఆకాశవాణి ప్రధాన కేంద్రాలు నిర్వహిస్తాయి.

హిందీ భాషలో రెండు పోటీలుంటాయి. ఒకటి, హిందీ భాషా ప్రాంతాలలోని విశ్వవిద్యాలయాలకూ, రెండవది హిందీ మాతృభాష కాని ప్రాంతాలలోని విశ్వ విద్యాలయాలకూను.

ప్రతీ విశ్వ విద్యాలయమూ ఎన్ని భాషలలో అయినా, ఒక్కొక్క భాషకు ఒక్కొక్క నాటకం చొప్పున యీ పోటీకి పంపుకోవచ్చు. నాటకం ఆడడానికి 30 నిమిషాల కంటె ఎక్కువ కాలం పట్టరాదు. నాటకం మౌలిక రచన కావాలి. ఆ విశ్వ విద్యాలయం విద్యార్థే రచించి నదై వుండాలి.

ఇందులో పోటీ చేయదలచిన విశ్వ విద్యాలయం ముందుగా రిహార్సలు చేసుకుని, వాటకాన్ని రేడియో కేంద్రంలో సమర్పించాలి. నాటకం ప్రతితో పాటు, నటీనట బృందమూ, నిర్వహకులూ కూడా యీ పోటీలో ఎవరెవరో తెలియ జేయ్యాలి.

హిందీ మాతృ భాష కాని ప్రాంతంలోని విశ్వ విద్యాలయం హిందీ నాటక పోటీలో పాల్గొన దలిస్తే, ఆ రచన హిందీలో మౌలిక రచన అయినా కావచ్చు లేదా అది ప్రాంతీయ భాషలో రచించిన మౌలిక నాటకానికి హిందీ అనువాదమైనా కావచ్చు.

ఈ అంతర్ విశ్వవిద్యాలయ నాటక పోటీలో పాల్గొన దలచిన కళాశాలలు యింకా వివరాలకు తమ తమ విశ్వ విద్యాలయాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చు.

కాళహస్తి తాలూకా ఎస్టేట్లు

హైదరాబాద్, ఆగస్టు 10

చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకాలోని గొట్టిపుడి, ముద్దుముడి, మదికాక, రాజుగుంట, చోడవరం, యు. టి. ఎస్టేట్లు విషయంలో అదనపు జడ్జ్‌వారు నష్టపరిహారం క్రింద, డి. ఐ. చెల్లింపుక్రింద రు. 23,923, రు. 11092ల చొప్పున చిత్తూరు జిల్లా జడ్జి, ఎస్టేట్ల డ్యూటీ ట్రిబ్యునల్ వద్ద 19-6-1959 తేదీన తాను ప్రభుత్వం పక్షాన డిపాజిట్ చేసినట్టు సెటిల్మెంట్సు డైరెక్టర్ ప్రకటిస్తున్నారు.

అదే జిల్లా కాళహస్తి, పుత్తూరు తాలూకాలలోని యీ క్రింద ఇవ్వబడిన ఎస్టేట్ల విషయంలో కూడా అదనపు నష్టపరిహారం క్రింద, డి. ఐ. చెల్లింపు క్రింద రూ. 34943.00 రూ. 22789.36 ల చొప్పున చిత్తూరు జిల్లా జడ్జి, ఎస్టేట్ల డ్యూటీ ట్రిబ్యునల్ వద్ద 31-3-1959 తేదీన తాను డిపాజిట్ చేశాడు.

జంగిలపాలెం, యు. టి. ఎస్టేటు, రేపల్లి, కుమ్మరిచెరువు, యు. టి. ఎస్టేటు చెరువుళ్ళచెరువు, యు. టి. ఎస్టేటు, ఉమ్మలగుంట, యు. టి. ఎస్టేటు, అనంతపద్మనాభపురం, యు. టి. ఎస్టేటు, రామలింగాపురం, చిట్టమం, యు. టి. ఎస్టేటు వద్ద, సమవపురం, యు. టి. ఎస్టేటు, బొమ్మరాజపురం అగ్రహారం యు. టి. ఎస్టేటు, తిరువణి గూపు ఎస్టేటు.

జిల్లాలలో అధికార వికేంద్రీకరణ

(1 వ పేజీ తరువాయి)

ఆ సవరణ కోరుతున్నది.

రద్దు చేయబడిన పంచాయతీ సంఘాలు, టౌన్ కమిటీల బాధ్యతలు, అధికారాలను ఆ యా ప్రాంతాల లోని పంచాయత్ సమితులు నిర్వహించేటట్టు వాటికి అవకాశం కల్పించ బడాలని సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ సభ్యుడు శ్రీ ఎమ్. రాజేశ్వరరావు గారు ప్రవేశపెట్టిన మరొక సవరణను ప్రభుత్వం ఆమోదించినది.

18 వ క్లాజులో 5 వ సబ్ క్లాజుకు సవరణపై చర్చ జరపటానికి సభవారు నిర్ణయించారు 5 వ క్లాజు పై చర్చ సందర్భంలో మొత్తం క్లాజుపై తిరిగి చర్చ జరపటానికి కూడా సభవారు నిర్ణయించారు. 59వ క్లాజులో నిర్దేశించబడిన ప్రకారం స్థానిక సెస్సు, తదితర పన్నులను విధించే అధికారాన్ని జిల్లా పరిషత్తులకు సంక్రమింప జేయటానికి ఆ సవరణ ఉద్దేశించినది.

19,20,21 క్లాజులను ఎటువంటి మార్పులు లేకుండా సభవారు ఆమోదించారు.

పంచాయత్ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులఅధికారాలు, విధులను నిర్వచిస్తున్న 22 వ క్లాజు కూడా ఆటే చర్చ లేకుండా ఆమోదించబడినది.

పంచాయత్ సమితిలోని సభ్యులు సమితి అధ్వర్యాన నడుపబడుతున్న ఏ పాఠశాలను గాని, హాస్పటల్, డిస్పెన్సరీ, టీకాల కేంద్రాన్ని గాని తనిఖీ చేయటానికి అధికారం ఇస్తున్న 23వ క్లాజుకు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్యగారు ప్రతిపాదించిన సవరణను మంత్రి ఆమోదించారు. ప్రస్తుత క్లాజు స్థానే కొత్త క్లాజు రూపొందించ బడినది.

కొత్త క్లాజు ప్రకారం సభ్యులను తనిఖీ చేసే అధికారం ఉండదు. అయితే పంచాయత్ సమితినిర్వహణలో లోపాలు గాని, సమితి ఆస్తి దుబారా కావటం గాని జరుగుతుంటే ఏ సభ్యుడైనా ఆ విషయాన్ని సమితి అధ్యక్షునికి గాని బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్‌కు గాని తెలియ జేయవచ్చు. ఒక ప్రాంతం, అవసరాలను గూర్చి దాన్ని అభివృద్ధి చేయటానికి తగిన సూచనలు కూడా చేయవచ్చు. సవరణపై ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరి అనుకూలంగా 73, ప్రతికూలంగా 41 ఓట్లతో సవరణ అంగీకరించబడినది.

ఈసవరణకు నిరసనగా కమ్యూనిస్టులు స్వతంత్రులు, సోషలిస్టు డెమోక్రటిక్ సభ్యులుసభనుంచి వాకౌట్ చేశారు. తనిఖీ చేసే అధికారాన్ని సెలెక్టు కమిటీ పరిశీలనలో ప్రభుత్వం అంగీకరించినదనీ, కాని ఇప్పుడు దాన్ని తొలగిరచటానికి పూనుకొన్నదనీ వారు విమర్శించారు. సభ్యులు తర్వాత కొద్ది సేపట్లో తిరిగి సభలో ప్రవేశించారు.

నవరణతోపాటు 23 వ క్లాజును, ఆట్టె అంత చర్చ లేకుండా 24, 25, 26, 27, 28 క్లాజులను సభవారు ఆమోదించారు.

ప్రాథమిక విద్యా, సాంఘిక విద్యా, ప్రజారోగ్యం, రోడ్లు, ఇంటిపన్ను మొదలైన పద్దుల క్రిందపంచాయత్‌సమితులకు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక గ్రాంటులు మంజూరుచేయాలని 28వ క్లాజు తర్వాత శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు ప్రతిపాదించిన కొత్త క్లాజును (28 ఎ) సభవారు తిరస్కరించారు.

ఇదేమాదిరి భూమి శిస్తులో కొంత శాతాన్ని పంచాయతీ సమితులకు సంక్రమింప జేయటానికి సంబంధించి29వ క్లాజుకు ప్రవేశ పెట్టబడిన సవరణలు కూడా ఓడిపోయాయి.

బడ్జెట్, ఎకౌంట్లు, ఆడిట్ వ్యవహారాలకు సంబంధించిన 30, 31, 32 క్లాజులు అంత చర్చ కాకుండానే ఆమోదించబడ్డాయి.

పంచాయత్ సమితి అధ్యక్షునిపై లేక ఉపాధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానానికి సంబంధించిన 33వ క్లాజుకు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు గారు (కమ్యూనిస్టు) ఒక సవరణ ప్రతిపాదించారు. తీర్మాన ప్రతిపాదకుల కనీస సంఖ్యను 2 వ వంతు నుంచి 3 వ వంతుకు లేదా 15కు(పదితక్కువైతే అది) తగ్గించాలని ఆ సవరణలో ఆయన సూచించారు,

బిల్లును నడిపిస్తున్న ప్లానింగ్ మంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి గారు సవరణను వ్యతిరేకించారు. ప్రస్తుత ఏర్పాటు సమితి సుస్థిరంగా పనిచేయ గలగటానికి ఉద్దేశించ బడిందని ఆయన అన్నారు.

ఈ సవరణతో పాటు విశ్వాస రాహిత్య తీర్మానాన్ని నోటీసు ఇచ్చిన 20 రోజుల్లో చర్చకు ఎత్తుకోవాలనీ, చర్చకు కేటాయించబడిన కాలపరిమితిని పొడిగించాలనీ, తీర్మానాన్ని ఆమోదించటానికి ఐదింట మూడు వంతులు గాక స్వల్ప మెజారిటీ చాలుననీ ప్రతిపాదించబడిన ఇతర సవరణలు కూడా ఓడిపోయాయి. క్లాజు ఆమోదించబడినది.

పంచాయత్ సమితి అధ్యక్షుడిని లేదా ఉపాధ్యక్షుడిని తొలగించే విషయంపై ప్రభుత్వానికి గల అధికారాన్ని నిర్వచిస్తున్న 34వ క్లాజుపై కొద్ది సేపు చర్చజరిగినది. దీనికిప్రతిపాదించబడిన సవరణలన్నీ ఓడిపోయాయి. క్లాజును ఓటింగుకు పెట్టగా ప్రతిపక్ష సభ్యులు డివిజన్ కోరారు. అనుకూలంగా 72 ఓట్లు, ప్రతికూలంగా 33 ఓట్లు వచ్చి క్లాజు ఆమోదించ బడినది.

తర్వాత జిల్లాపరిషత్తులకుసంబంధించిన 36 క్లాజును సభవారు చర్చించారు. జిల్లా పరిషత్తులను వయోజన ఓటింగ్ పద్ధతిపై ప్రత్యక్ష ఎన్నికద్వారా నెలకొల్పాలని ప్రతిపక్ష సభ్యులు కొన్ని సవరణలు ప్రవేశపెట్టగా అవి ఓడిపోయాయి.

మధ్యాహ్న విరామ సమయానికి క్లాజుపై చర్చ పూర్తికాలేదు.

తర్వాత జిల్లా పరిషత్తులలో స్త్రీలు, షెడ్యూల్డ్ తరగతుల ప్రాతినిధ్యాన్ని హెచ్చించటానికి, జిల్లా పరిషత్తులలో పంచాయత్ సమితి లేని ప్రతి బ్లాక్ ప్రాంతాల నుంచి ఒక సభ్యుని ఎన్నుకోవటానికి అవకాశం కల్పిస్తున్న సవరణలతో క్లాజు ఆమోదించ బడినది. 37వ క్లాజును చర్చ లేకుండా సభవారు ఆమోదించారు.

జిల్లా పరిషత్తులకు కార్యదర్శిని నియమించటానికి సంబంధించిన 38వ క్లాజుపై చర్చ సందర్భంలో ప్లానింగ్ మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారు జిల్లా ప్లానింగ్ అధికారులను పరిషత్తు కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని ప్రకటించారు. అదే విషయాన్ని కోరుతూ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య గారు లోగడ ఒక సవరణ తీర్మానానికి నోటీసు ఇచ్చి ఉన్నారు. మంత్రి ప్రకటన తర్వాత దాన్ని ఆయన ఇక ప్రతిపాదించ లేదు.

38, 39, 40, 41, 42క్లాజులకు సవరణలేవీ ప్రతిపాదించబడ లేదు. సభవారు వాటిని ఆటె చర్చ లేకుండానే ఆమోదించారు.

మిగతా క్లాజులు కొన్ని సవరణలతోను, కొన్ని యథాతథంగాను ఆమోదించ బడ్డాయి.

18 వ క్లాజులో 8.వ సబ్ క్లాజుకు సంబంధించి లోగడ నిలిపి వేసిన చర్చను 59 వ క్లాజుపై చర్చ సందర్భంలో సభ్యులు తిరిగి ఎత్తుకున్నారు.

పంచాయతీ సంఘం, లేక టౌన్ కమిటీ విధించే ఏ పన్ను పై నైనా, లేక ఎటువంటి స్థానికపన్నుపై నైనా (ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ ప్రమాణాల ప్రకారం) పంచాయతీ సమితి సర్‌ఛార్జి విధించటానికి ఈ క్లాజు అవకాశం ఇస్తున్నది.

కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు ఈ ఏర్పాటును వ్యతిరేకించారు. అధికారాన్ని నిర్వహించే వారికి ఏ పన్ను విషయంలోనైనా ఒక గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించటం మంచిది కాదనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అది విరుద్ధమైనదనీ ఆయన అన్నారు. దానిపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు సర్‌ఛార్జి గరిష్ఠ ప్రమాణానికి సంబంధించిన నిబంధనావళి సభలో చర్చకు ప్రవేశ పెట్ట బడుతుందనీ, సభవారు అప్పుడు దాన్ని సవరించ వచ్చుననీ అన్నారు. సబ్ క్లాజు ఆమోదించబడినది.

మిగతా క్లాజులు కూడా కొద్దిపాటి చర్చతో ఆమోదించబడి బిల్లు మూడవ రీడింగ్ పూర్తి అయినది.

Edited by Sri K.S. Subrahmanyam, Published by Smt. Sita Yudhvir, and Printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad-Dn.



1954 ఏప్రిల్‌లో వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి వారు భావనగర్‌లో కేంద్ర ఉప్పు పరిశోధన సంస్థను స్థాపించారు. ఈ పరిశోధనాలయంలో ఉప్పు వుపయోగాలపైనా, వాటి ఉప వుత్పత్తులపైనా పరిశోధనలు జరుపుతున్నారు.

ఈ పరిశోధనలన్నీ కూడా పరిశ్రమల వారితోను, వాడకందారులతోను సంప్రదిస్తూనే చేస్తున్నారు. చిత్రంలో పరిశోధనాలయంలోని విశ్లేషణ విభాగంలో పనిచేసే ఒక రసాయనిక శాస్త్రజ్ఞుని చూడవచ్చు.

నగరంలో నేడు

సాయంకాలం 6 గంటలకు హుసేనీ ఆలం కమాన్ వద్ద మునిసిపల్ ఆట స్థలం, పెవిలియన్‌కు స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ ముక్కలయే సూచన

(1 వ పేజీ తరువాయి)

లలో జరగబోతున్న కార్యవర్గ సమావేశానికి పరిశీలకులు తమ నివేదికను సమర్పిస్తారు.

ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ఐదుగురు స్వతంత్ర పార్టీ సభ్యులు ఉన్నారు. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ విచ్ఛిత్తి ఫలితంగా తమ సంఖ్య తప్పక పెరగ గలదని స్వతంత్రపార్టీ సభ్యులు భావిస్తున్నారు. సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ విచ్ఛిన్నమై కొందరు స్వతంత్ర పార్టీలో చేరిన పక్షంలో అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం ప్రతిపత్తిని కోరే అవకాశం ఎస్. డి. పి. కోల్పోతుంది.

త్రివేంద్రం, ఆగస్టు 11

దౌర్జన్య చర్యలకు శిక్షలు పొందిన వారు తప్పించి ఇటీవల జరిగిన ఆందోళన సందర్భంగా జైళ్లలో ఉన్న ఖైదీలందరి విడుదల ఈ నెల 13 వ తేదీ నాటికి పూర్తి కాగలదని నేడిక్కడి అధికార రీత్యా తెలియ వచ్చింది.

వియత్‌నామ్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

జెనీవాసమావేశానికి అధ్యక్షత వహించిన రెండుదేశాలకు(బ్రిటన్, రష్యాలు), ఆ సమావేశంలో పాల్గొన్న దేశాలకు, అంతర్జాతీయ (ఇండో చైనా) కమిషన్ సభ్యులకు ఆ కమిషన్ తిరిగి లావోస్‌లో పని చేసేటట్టు చూడవలసిందిగా ఉత్తర వియత్నాం ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన చేసిన ప్రకటనలో ఉన్నది.

మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి మున్సిఫ్ మేజస్ట్రేట్ వారి కోర్టులో

కల్వకుర్తి మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ ఎస్. ఎమ్. అబ్బాస్ రజాబైదీ, ఎమ్.ఎ.,ఎల్.ఎల్.ఎమ్. సమక్షంలో

ఓ. ఎస్. నెం. 10 ఆఫ్ 1959-60

వాది: లక్ష్మీనారాయణరావు

ప్రతివాది: హనుమంతరావు

హనుమంతరావుకు, తండ్రి శ్రీరాములు, కులం బ్రాహ్మలు, వయస్సు 50, విఠాయిపల్లి గ్రామ నివాసి, కల్వకుర్తి తాలూకా.

వాది నీ మీద ఒక దావాను వేశాడు. సదరు దావాలో సమన్లు జారీ చేయబడినా, అవి నీకు చేరక తిరిగి వచ్చినవి. అందువలన నిన్ను ఆదేశించడమేమనగా, ఈ కోర్టులో 14-8-1959న ఉదయం 11 గంటలకు స్వయంగా గాని లేక లాయరు ద్వారాగాని హాజరు కావలెను. లేని పక్షంలో నీ పరోక్షంలో దావా విచారించబడి తీర్పు ఇవ్వబడును.

ఈ 1959 జూలై 25వ తేదీన నాచే స్వయంగా ఇవ్వబడినది.

ఆదేశానుసారం

(సం) సూపరింటెండెంట్

కల్వకుర్తి మున్సిఫ్ మేజస్ట్రేట్ కోర్టు.

మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలేట్ టీని

లాసా స్పెషల్ టీని

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని షాపులలోను దొరుకును

చైనా నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహి మార్కెట్, హైదరాబాద్

(B. N. P.)

14-8-59 బ్రహ్మాండమైన విడుదల!

ద్వాపరయుగంలో ధర్మంనశించి, సన్మార్గుల ఉనికి నశించి దుర్మార్గుల పాపకార్యాలు విజృంభించడంతో, ధర్మం ప్రతిష్ఠించడంకోసం శ్రీ కృష్ణునిగా భువి నవతరించిన శ్రీ మహావిష్ణువు లీలలు ఉత్తమంగా చిత్రింపబడిన...

★

రంగారావు
రేలంగి
గుమ్మడి
సూరిబాబు
పద్మనాభం
కుటుంబరావు
నల్లా రామమూర్తి
బాలకృష్ణ
శ్రీరంజని
లక్ష్మీరాజ్యం
సంధ్య
సూర్యకాంతం
రీటా
బేబీ ఉమ.

నృత్యములు;

కమలా లక్ష్మణ్,
సాయి సుబ్బలక్ష్మి,
ఇ. వి. సరోజ,
కుచలకుమారి

★

ప్యాలెస్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ రామా వరంగల్

శుక్రవారం 3 ఆటలు: 2-20, 6-00, 9-30

శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 11-30, మ॥ 2-30, 6-00, 9-30

17-8-59 నుండి, 20-8-59 వరకు రెండు థియేటర్లలోను 2-30 గంటలకు ప్రత్యేక మ్యాటినీలు.